Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

మంగళవారం, 24 సెప్టెంబర్ 2024 | విజయవాడ | సంపుటి: 01 - సంచిక : 100 | పేజీలు : 12 వెల రూ.6.50

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi



తిరుమల శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా ముగిసిన శాంతి హోమం

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

## మైనారిటీల అభివృద్ధికి..
# సంక్షేమ పథకాలు

- ❖ కడప హజ్ హౌస్, గుంటూరు క్రిస్టియన్ భవన్ పూర్తికి ఆదేశం
- ❖ నూర్‌బాషా కార్పొరేషన్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి నిర్ణయం
- ❖ ఇమామ్‌లకు, మౌజన్‌లకు రూ.10 వేలు, రూ.5 వేలు గౌరవ వేతనం
- ❖ సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు

**అమరావతి-సూర్య వాస్తవం**



ముస్లిం మైనారిటీ వర్గాలకు అందే పథకాలను రీస్ట్రక్చర్ చేయాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అధి కారులను ఆదేశించారు. గత తెలుగు దేశం ప్రభుత్వంలో ఇచ్చిన పథకాలు, ఎన్నికల్లో ప్రకటించిన హామీల నేపథ్యంలో....ఇప్పుడున్న పరిస్థితులకు అనుగుణంగా పథకాల రూపకల్పన చేయాలని.. వీటి కోసం పథకాలను రీ స్ట్రక్చర్ చేయాలని సీఎం ఆదేశించారు. మైనారిటీ సంక్షేమం పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు సోమవారం సచివాలయంలో సమీక్ష చేశారు. ప్రధాన మంత్రి జన్ వికాస్ కార్యక్రమం కింద మంజూరైన రూ.447 కోట్ల కు సంబంధించి పెండింగులో ఉన్న పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. తెలుగు దేశం ప్రభుత్వంలో మంజూరై కొంత మేర నిర్మాణాలు జరిగిన షాదీఖానాలు, ఇతర నిర్మాణాలు పూర్తి చెయ్యాలని సీఎం ఆదేశించారు. ప్రారంభం కాని పనులను రద్దు చేసి పునః సమీక్ష చేయాలని సూచించారు. కడపలో హజ్ హౌస్ కోసం నాడు తెలుగుదేశం ప్రభుత్వం రూ. 24 కోట్లు మంజూరు చేసి 80 శాతం మేర నిర్మాణం పూర్తి అయిందని అధికారులు తెలిపారు. ఈ నిర్మాణాన్ని

- మిగతా 2లో..

### కులగణన పేరు చెప్పడానికే మోడీ
## భయపడుతున్నారు
### - కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీజేపీపై మండిపడ్డారు. బీజేపీ బహుజన వ్యతిరేకి అని ఆయన ఆరోపించారు. కేంద్రం తమకు వ్యతిరేకంగా ఎన్ని ప్రచారాలు చేసినా.. రిజర్వేషన్లను కాపాడుకుంటామన్నారు. 'కుల గణన' పేరు చెప్పడానికే ప్రధాని మోడీ భయపడుతున్నారని అన్నారు. బహుజనులు వారి హక్కులను పొందడం బహుశా ఆయనకు ఇష్టం లేదేమోనని సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు. "బహుజన వ్యతిరేక బీజేపీ ఎన్ని అబద్ధాలు వ్యాప్తి చేసినా రిజర్వేషన్లకు నష్టం జరగనివ్వమని అన్నారు. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగించి సమగ్ర కులగణన జరిపి ప్రతీ వర్గానికి హక్కులు, వాటా, న్యాయం జరిగేవరకు ఆగబోము" అని రాహుల్ అన్నారు. కులగణన అనేది దేశంలోని రాజకీయ సమస్య మాత్రమే కాదని, వెనకబడిన వర్గాల వారికి న్యాయం చేయడమే తన జీవిత లక్ష్యమని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.

### కర్నూలులో హైకోర్టు బెంచ్
## ఏర్పాటుకు ప్రతిపాదనలు

- ◆100 ఎకరాల్లో అమరావతిలో లీగల్ కాలేజ్
- ◆జూనియర్ న్యాయవాదులకు రూ.10 వేల గౌరవ వేతనం
- ◆నిందితులకు శిక్ష పడేలా ప్రాసిక్యూషన్ ఉండాలి
- ◆ సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు

**అమరావతి-సూర్య వాస్తవం**

కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్రానికి పంపుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేసి కేంద్రానికి పంపనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. సోమవారం సచివాలయంలో న్యాయశాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. రాజధాని అమరావతిలో 100 ఎకరాల విస్తీర్ణంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ద్వారా ఇంటర్నేషన్ లా స్కూల్ ఏర్పాటును ముందుకు తీసుకువెళ్లాలని సీఎం సూచించారు. బెంగుళూరుకు చెందిన నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ, గోవాలోని ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థల తరహాలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యుత్తమ ఇనిస్టిట్యూట్ ను అమరావతిలో ఏర్పాటు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. అదే విధంగా జూనియర్ న్యాయవాదులకు నెలకు గౌరవ వేతనం కింద రూ.10 వేలు ఇస్తామని మేనిఫెస్టోలో చెప్పామని...ఆ మేరకు చెల్లించేందుకు ప్రక్రియ ప్రారంభించాలని సీఎం అధికారలకు సూచించారు. జూనియర్ న్యాయవాదులకు శిక్షణ కేంద్రం కోసం అకాడమీ ఏర్పాటు అంశంపైనా

- మిగతా 2లో..

### వచ్చే సీజన్ లోపు
## హంద్రీ-నీవా పనులు పూర్తి
### - పెండింగ్ పనులను పరిశీలించిన ఇరిగేషన్ మంత్రి నిమ్మల



**బైరెడ్డిపల్లి-సూర్య వాస్తవం:** హంద్రీనీవా మరియు కైగల్ ఎత్తిపోతల ప్రాజెక్టులకు త్వరలో మహర్దశ రానున్నట్టు నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. పలమనేరు నియోజకవర్గం పెద్దపంజాణి మండలంలోని అప్పిన నపల్లి వద్ద కుప్పం బ్రాంచ్ కెనాల్ రెండవ దశ పనులను స్థానిక శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డితో కలిసి సోమవారం ఆయన పరిశీలించారు. అదే విధంగా బైరెడ్డిపల్లి మండలంలోని కైగల్ ఎత్తిపోతల ప్రాజెక్టును సందర్శించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ప్రసంగించారు. రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి డా.నిమ్మలరామానాయుడు సోమవారం మధ్యాహం బైరెడ్డి పల్లి మండలం కైగల్ వాటర్ ఫాల్స్ ప్రాంతంను పలమనేరు శాసన

- మిగతా 2లో..

### పోలేరమ్మ జాతరకు
## పకడ్బందీగా ఏర్పాట్లు
### - 25, 26 తేదీల్లో మద్యం దుకాణాలు బంద్ - జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్



**తిరుపతి -సూర్య వాస్తవం:**

వెంకటగిరి పోలేరమ్మ జాతర ప్రశాంత వాతావరణంలో జరిగేలా సంబంధిత శాఖలు సమన్వయంతో చేపట్టి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్శనం జరిగేలా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. సోమవారం మధ్యాహ్నం వెంకటగిరి పింజలి వీరయ్య కళ్యాణ మంటపం నందు కలెక్టర్ స్థానిక వెంకటగిరి ఎమ్మెల్యే కొరుగొండ్ల రామకృష్ణ, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా ఐఏఎస్, మునిసిపల్ చైర్మన్ నక్కా భానుప్రియ, ఎంపీపీ తనూజా రెడ్డి మరియు సంబంధిత శాఖల అధికారులతో కలిసి వెంకటగిరి పోలేరమ్మ జాతర ఏర్పాట్లపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెంకటగిరి పోలేరమ్మ జాతర వైభవంగా నిర్వహించేందుకు సంబంధించి శాఖల విభాగాలు ప్రణాళిక బద్దంగా ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వం వెంకటగిరి

- మిగతా 2లో..

### లెబనాన్‌పై
## ఇజ్రాయెల్ వరుస దాడులు
### - 100 మందికి పైగా మృతి



**లెబనాన్- -సూర్య వాస్తవం**

లెబనాన్‌లో ఇజ్రాయెల్ సైన్యం గత కొన్నిరోజులుగా దాడులకు పాల్పడుతూనే ఉంది. తాజాగా సోమవారం తూర్పు, దక్షిణ లెబనాల్‌పై ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో వంద మందికి పైగా మృతి చెందారు. 400 మందికి పైగా గాయపడ్డారు. మరణించిన వారిలో చిన్నారులు, మహిళలు, పారామెడిక్స్ కూడా ఉన్నారని లెబనాన్ ఆరోగ్య మంత్రిత్వశాఖ తెలిపింది. లెబనాన్ టెలికమ్స్ హెడ్ ఇమాద్ మీడియాతో మాట్లాడుతూ 'లెబనాన్ ప్రజల్ని ఖాళీ చేయాలని బెదిరిస్తూ ఇజ్రాయెల్ సైన్యం నుంచి 80 వేల ఫోన్ కాల్స్ వచ్చాయి' అని ఆయన అన్నారు. దక్షిణ లెబనాన్, రాజధాని బీరుట్‌లోని ప్రజలకు బెదిరింపు కాల్స్ వచ్చినట్లు మీడియా సమాచారం. ఇజ్రాయెల్ సైన్యం చేస్తున్న ఈ దురాక్రమణను ఆపాలని లెబనాన్ ప్రధాని నాజిబ్ మికాటి ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిని కోరారు. ఇజ్రాయెల్‌ని ప్రభావితం చేసే మరికొన్ని దేశాలకు పిలుపునిచ్చారు. వరుస దాడులతో అట్టుడుకుతుండటంతో లెబనాన్‌లో రెండురోజుల పాటు పాఠశాలలను మూసి వేయనున్నట్లు లెబనాన్ విద్యా మంత్రి ప్రకటించారు.

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## నేడు, రేపు తెలంగాణలో భారీ వర్షాలు

**హైదరాబాద్-సూర్య వాస్తవం**



నైరుతి రుతుపవనాల తిరోగమనంలోనూ రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. గత మూడు రోజులుగా తెలంగాణ వ్యాప్తంగా భారీ వానలు పడుతున్నాయి. రాష్ట్రంలో నేడు, రేపు కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణశాఖ హెచ్చరించింది. ఈ మేరకు రాష్ట్రానికి ఎల్లో అలెర్ట్ జారీచేసింది.

- మిగతా 2లో..

## తితిదే ప్రక్షాళనకు సమయం ఆసన్నమైంది
### - మంత్రి నాదెండ్ల మనోహర్

**అమరావతి-సూర్య వాస్తవం**



తితిదే విషయంలో వైసీపీ ప్రభుత్వం అహంకారంతో వ్యవహరించిందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా గుంటూరు జిల్లా తెనాలిలో నిర్వహించిన మహా యాగంలో ఆయన

- మిగతా 2లో..

## వచ్చే సీజన్ లోపు
# హంద్రీ-నీవా పనులు పూర్తి

(మొదటిపేజీ తరువాయి)
సభ్యులు ఎన్.అమరనాథ్ రెడ్డి, ఎం ఎల్ సి డా.కంచర్ల శ్రీకాంత్ తో కలసి పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాయలసీమ ప్రాంతంలోని రిజర్వాయర్ల పూర్తికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, హంద్రీనీవా ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి గత రెండు రోజుల నుంచి హంద్రీనీవా పనులను పరిశీలిస్తున్నామన్నారు. వచ్చే సీజన్ కల్లా వీటిని ఒక ప్రణాళిక బద్ధంగా పూర్తి చేసేందుకు ప్రజా ప్రతి నిధులతో కలిసి పరిశీలిస్తున్నామన్నారు. కైగల్ రిజర్వాయర్ కు గతంలో నిధులు మంజూరు చేసినా పనులు జరగలేదన్నారు. కైగల్ రిజర్వాయర్ పనులను కూడా పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజలకు సాగు, తాగునీరు అందించే బాధ్యతను తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమములో పలమనేరు ఆర్ డి ఓ మనోజ్ రెడ్డి, నాయకులు సి ఆర్ రాజన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నేడు, రేపు తెలంగాణలో భారీ వర్షాలు

(మొదటిపేజీ తరువాయి)
ఆసిఫాబాద్, ఆదిలాబాద్, పెద్దపల్లి, మంచిర్యాల, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట జిల్లాలో నేడు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. మిగిలిన జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఒక ఆవర్తనం ఏర్పడగా, మయన్మార్ తీరం, దాని పరిసర ప్రాంతాల్లో రెండో ఆవర్తనం కొనసాగుతోందని, వీటి ప్రభావంతో నేడు పశ్చిమ మధ్య బంగాళాఖాతం, దాని పరిసర ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో వచ్చే నాలుగు రోజులు రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా కొత్తూరులో నిన్న సాయంత్రం కురిసిన భారీ వర్షానికి కొత్తూరు సమీపంలోని అండర్‌పాస్‌లో హైదరాబాద్ నుంచి వెళ్తున్న కారు చిక్కుకుపోయింది. ఉమ్మడి పాలమూరు జిల్లాలో పిడుగుపాటుకు ఇద్దరు మహిళలు మృతి చెందారు.

## తితిదే ప్రక్షాళనకు
# సమయం ఆసన్నమైంది

(మొదటిపేజీ తరువాయి)
పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. "గత పాలకులకు తితిదే టికెట్లు అమ్ముకునే శ్రద్ధ.. ప్రసాదంపై పెట్టలేదని అన్నారు. ఐదేళ్లుగా నాణ్యత లేని లడ్డూ ప్రసాదాలు తయారు చేశారు. సంబంధంలేని వ్యక్తులను పాలక మండలిలో నియమించారని ధ్వజమెత్తారు. మా కూటమి ప్రభుత్వం ఆలయ అభివృద్ధికి నిజాయతీగా పని చేసే వారినే నియమిస్తామని తెలిపారు. తితిదే ప్రక్షాళనకు సమయం ఆసన్నమైంది" అని అన్నారు.

# విద్యార్థులకు అంతంతమాత్రంగా భోజనం

## - పట్టించుకోని అధికారులు : ఏఐఎస్ఎఫ్



**పత్తికొండ టౌన్-సూర్య వాస్తవం:** పట్టణంలో పుచ్చకాయల రోడ్డులో ఉన్నటువంటి ఏపీ ఆర్ జె సి పాఠశాల నందు విద్యార్థులకు తినటానికి తిండి కరువైందని, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అల్తాఫ్ అన్నారు. సోమవారం స్థానిక ఏపీ ఆర్ జె సి స్కూల్ నందు ఏఐఎస్ఎఫ్ బృందం అక్కడికి వెళ్లి పరిశీలించగా, విద్యార్థులు పప్పులేని అన్నం తింటున్నారని, మొదటిలో అన్నం పెట్టించుకున్న విద్యార్థులకు మాత్రమే సరిపోతుందని, మిగతా వారంతా ఖాళీ అన్నంతోనే తినవలసి వస్తుందని అక్కడ విద్యార్థులు తెలియజేశారు, అంతేకాకుండా నాణ్యతలేని పప్పు చేయడం వల్ల విద్యార్థులు తినలేక పోతున్నామని, పప్పులో నీటి సాంద్రత ఎక్కువ ఉండటం వలన రుచి లేని తిండి తిని చదువుకోవడం చాలా కష్టంగా ఉందని, ఈ సమస్య గురించి ఉపాధ్యాయులకి చెప్పిన వారు పట్టించుకోవడంలేదని అక్కడి విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ...... ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన ఆహారం (పోషకాలతో కూడిన ఆహారాన్ని) అందించాలని మెనూ సక్రమంగా పాటించాలని తదితర షరతులు పెట్టినా కూడా కింది స్థాయి అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టు అందిన కాటికి దోచుకుంటున్నారు. దీనికి ఏఐఎస్ఎఫ్ గా తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇలాంటి వారిపై తక్షణమే చర్యలు తీసుకొని విద్యార్థులకు సక్రమంగా మెనూ పాటించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని వారు తెలిపారు. లేని పక్షంలో అఖిల భారత విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థులను కలుపుకొని ఉద్యమాలకు సిద్ధమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి శివ పట్టణ అధ్యక్ష కార్యదర్శి వినోద్ రమేష్ నాయకులు కిరణ్ రవి రంజిత్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీల అభివృద్ధికి సంక్షేమ పథకాలు

(మొదటిపేజీ తరువాయి)
సాధ్యమైనంత త్వరగా పూర్తి చెయ్యాలని సీఎం సూచించారు. మైనారిటీ విభాగానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి చెందిన పలు శిక్షణా సంస్థలు ఇక్కడ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. అలాగే గుంటూరు క్రిస్టియన్ భవన్ కు నాడు తెలుగుదేశం ప్రభుత్వం రూ.16 కోట్లు మంజూరు చేయగా 50 శాతం పనులు పూర్తి అయ్యాయని అధికారులు వివరించగా...మిగిలి ఉన్న పనులను పూర్తి చెయ్యాలని సీఎం ఆదేశించారు. వక్ఫ్ బోర్డు భూముల సర్వే రెండేళ్లలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. మైనారిటీలకు ఇచ్చే ఆర్థిక సహకార పథకాలను రీ స్ట్రక్చర్ చేయాలని సూచించారు. వక్ఫ్ బోర్డ్ భూముల అభివృద్ధి పరిచేందుకు అధికారులు చేసిన ప్రతిపాదనలకు సీఎం అంగీకారం తెలిపారు. వక్ఫ్ బోర్డు భూములను అభివృద్ధి చేయాలని...అందులో ఆ వర్గానికి చెందిన వారే భాగస్వాములుగా ఉండేలా చూడాలన్నారు. వక్ఫ్ బోర్డు కు ఆదాయం తీసుకురావడంతో పాటు....భూముల అభివృద్ధి ఫలాలు ఆ వర్గానికే అందేలా చూడాలని సూచించారు. అదే విధంగా నూర్ బాషా కార్పొరేషన్ ఏర్పాటుకు సీఎం అంగీకారం తెలిపారు. మత కార్యక్రమాల్లో ప్రభుత్వ శాఖలు అనవసర జోక్యం చేసుకోవద్దని....వారి గౌరవాలకు భంగం కలగకుండా ప్రభుత్వ శాఖలు పనిచేయాలని సీఎం సూచించారు. ఇమామ్ లకు, మౌజన్ లకు నెలకు గౌరవ వేతనం కింద రూ.10 వేలు, రూ.5 వేలు ఇస్తామన్న హామీని త్వరలో అమల్లోకి తేవాలని అధికారులకు చంద్రబాబు సూచించారు. అర్హత ఉన్న ఇమామ్ లను ప్రభుత్వ ఖాజీలు గా నియమించాలని సీఎం తెలిపారు. మసీదుల నిర్వహణకు రూ. 5 వేలు ఆర్థిక సాయం., హజ్ యాత్రకు వెళ్లే వారికి రూ. 1 లక్ష సాయం ఇచ్చే కార్యక్రమాలకు కూడా శ్రీకారం చుట్టాలని సీఎం ఆదేశించారు. మైనారిటీలకు స్మశాన వాటికల స్థలం కేటాయింపు కోసం జిల్లా కలెక్టర్ల ద్వారా ప్రక్రియ మొదలు పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఎన్ ఎండి ఫరూక్, అధికారులు పాల్గొన్నారు.

## కర్నూలులో హైకోర్టు బెంచ్
# ఏర్పాటుకు ప్రతిపాదనలు

కసరత్తు చేయాలని సూచించారు. అనంతరం ప్రాసిక్యూషన్ విభాగంపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. నమోదైన కేసులు, రుజువైన నేరాల అంశంలో శిక్షపడే శాతం పెరగాలని...దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేసే పద్దతులను అవలంభించాలని సీఎం సూచించారు. తప్పు చేసిన వారికి శిక్ష పడుతుంది అనే నమ్మకం కలిగేలా ప్రాసిక్యూషన్ ఉండాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆస్తులు కాపాడే విషయంలో లిటిగేషన్లు పెట్టాలే కానీ...అనవసర వివాదాలు తెచ్చేలా లిటిగేషన్ ప్రభుత్వం నుంచి ఉండకూడదని సీఎం వ్యాఖ్యానించారు. న్యాయ శాఖపై మరింత సమగ్రంగా సమీక్ష చేయాల్సి ఉందన్నముఖ్యమంత్రి...మరిన్ని వివరాలతో రావాలని అధికారులను ఆదేశించారు.

## పోలేరమ్మ జాతరకు
# పకడ్బందీగా ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)
పోలేరమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనే అవకాశం ఉందని, ప్రశాంత వాతావరణంలో అమ్మవారి దర్శనం జరిగేలా చూడాలని తెలిపారు. భక్తుల రద్దీ దృష్ట్యా సంబంధిత శాఖలు సమన్వయంతో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. క్యూ లైన్ నియంత్రణ, కంట్రోల్ రూం ఏర్పాటుతో పర్యవేక్షణ, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, పోలీస్ బందోబస్తు, మెడికల్ క్యాంపు లు ఏర్పాటు, అంబులెన్స్ లు అందుబాటులో ఉంచడం, త్రాగు నీరు ఏర్పాటు తగినంత ఉండాలని, విద్యుత్తు సరఫరా లో అంతరాయం లేకుండా జనరేటర్ ఏర్పాట్లు చూడాలని, ఫైర్ సేఫ్టీ, బ్యారికేడ్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ అనౌన్స్మెంట్, రవాణా సౌకర్యం, హెల్ప్ డెస్క్ తదితర ఏర్పాట్లు పూర్తి స్థాయిలో ఉండాలి అని సంబంధిత అధికారులను ఆదేశించారు. శానిటేషన్, పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాట్లపై మునిసిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతర ముగింపు రోజులలో భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని వారికి ఎటువంటి ఆటంకం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఈ నెల 25న మధ్యాహ్నం 3 గం. నుండి 26 న రాత్రి 7 గం. ల వరకు డ్రై డే మద్యం దుకాణాలు మూసి వేయాలని ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరా, జనరేటర్ ఏర్పాటు ఉండేలా విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే రామకృష్ణ మాట్లాడుతూ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ రాష్ట్ర ప్రభుత్వం తరపున పోలేరమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు అని అన్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు ఆనం రామ నారాయణరెడ్డి కూడా రానున్నారని తెలిపారు. దర్శనం కోసం వచ్చే సామాన్య భక్తులకు ఇబ్బంది కలగకుండా దర్శన ఏర్పాట్లు ఉండాలని కల్పించాలని తెలిపారు. గతంలో కన్నా రేట్లు తగ్గించి రూ.300, రూ.100 మరియు ఉచిత దర్శనం వంటి ఏర్పాటుతో పాటు విఐపి క్యూ లైన్ ఏర్పాటుతో 4 క్యూ లైన్లు ఏర్పాటు ఉంటుందని తెలిపారు. ప్రజలు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఎస్పీ సుబ్బారాయుడు మాట్లాడుతూ సుమారు 1245 మంది బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, 104 సీసీ కెమెరాల ఏర్పాటుతో కంట్రోల్ రూం ద్వారా పర్యవేక్షణ చేస్తూ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షించనున్నామని, పార్కింగ్ ఏర్పాట్లు పక్కాగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. బాణాసంచాలు ఈ నెల 25న రాత్రి 7 నుండి రాత్రి 9 వరకు పాత బస్ స్టాండ్ సమీపంలో ఆరు బయలు నందు మాత్రమే కాల్చడానికి అనుమతి అని తెలిపారు. గూడూరు సబ్ కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖలను సమన్వయము చేసుకుని పోలేరమ్మ అమ్మవారి జాతర ఘనంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అడిషనల్ ఎస్పీలు రవి మనోహరాచారి, గూడూరు డిఎస్పీ రమణ కుమార్, జిల్లా దేవదాయ శాఖ అధికారి రామకృష్ణారెడ్డి, వెంకటగిరి మునిసిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్ పాల్గొన్నారు.

## సామాజిక సేవా స్ఫూర్తిని..
# పెంపొందించడమే ఎన్ఎస్ఎస్ లక్ష్యం

## -నేడు జాతీయ సేవా పథకం దినోత్సవం

**తిరుపతి-సూర్య వాస్తవం**

విద్యార్థి దశ నుంచే సేవా భావం, క్రమశిక్షణ, సమాజంపై అవగాహన కల్పించేందుకు జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్)ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. తమ కళాశాలలతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలోను, ప్రజలను సమాజ సేవ పట్ల చైతన్యపర్చడంలోను ఎన్ఎస్ఎస్ వలంటీర్ల కృషి వెల కట్టలేనిది. సమాజంలో ఉన్నవారిని చైతన్యపర్చడంతో పాటు, సమాజ సేవను తమ సేవగా భావించే భావజాలం విద్యార్థి దశ నుంచే అలవాటు చేయడం ద్వారా దేశ భవిష్యత్తుకు పునాదులు వేసినట్లవుతుంది. ప్రతిఫలం ఆశించకుండా సేవా మార్గం పట్టేవారే ఎన్ఎస్ఎస్‌లో వలంటీర్లుగా చేరతారు.

జాతీయ సేవా పథకం (నేషనల్ సర్వీస్ స్కీమ్ ) భారత ప్రభుత్వం చేత 1969 సంవత్సరం ప్రారంభించబడిన యువజన కార్యక్రమం. ఈ పథకాన్ని ప్రారంభించి నేటికి 56 సంవత్సరాలు.(సెప్టెంబర్ 24 2024), ఇక దీని చరిత్రలోకి పోతే డా. డి.ఎస్. కొఠారి (1964-66) నేతృత్వంలోని విద్యా కమిషన్, విద్య అన్ని దశలలో ఉన్న విద్యార్థులను ఏదో ఒక విధమైన సామాజిక సేవతో ముడిపెట్టాలని సిఫారసు చేసింది. ఏప్రిల్ 1967 సంవత్సరంలో రాష్ట్రాల విద్యాశాఖ మంత్రి వారి సమావేశంలో దీనిని పరిగణనలోకి తీసుకున్నారు. అయితే అప్పటికే విశ్వవిద్యాలయ దశలో, స్వచ్ఛంద ప్రాతిపదికన ఉనికిలో ఉన్న నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్ సి సి) లో చేరడానికి విద్యార్థులను అనుమతించాలని, దీనికి ప్రత్యామ్నాయాన్ని నేషనల్ సర్వీస్ స్కీం (ఎన్ఎస్ఎస్) అని పిలువబడే కొత్త కార్యక్రమం రూపంలో వారికి అందించవచ్చని వారు సిఫార్సు చేశారు. 1969 సంవత్సరంలో సెప్టెంబరులో జరిగిన వైస్ చాన్సలర్స్ కాన్ఫరెన్స్ ఈ సిఫారసు ప్రకారంగా,సమస్యను వివరంగా పరిశీలించడానికి వైస్ చాన్సలర్లతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయవచ్చని సూచించారు. భారత ప్రభుత్వ విద్యపై జాతీయ విధానం ప్రకటనలో, పని అనుభవం, జాతీయ సేవ విద్యలో అంతర్భాగంగా ఉండాలని నిర్దేశించ బడింది. మే, 1969 సంవత్సరంలో, విద్యా మంత్రిత్వ శాఖ, విశ్వవిద్యాలయ గ్రాంట్స్ కమిషన్ ఏర్పాటు చేసిన విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యా సంస్థల విద్యార్థుల ప్రతినిధుల సమావేశం కూడా ఏకగ్రీవంగా 'జాతీయ సేవ జాతీయ సమైక్యతకు శక్తివంతమైన సాధనం కాగలదని ప్రకటించింది. పట్టణ విద్యార్థులను గ్రామీణ జీవితానికి పరిచయం చేయడానికి, తద్వారా దేశ పురోభివృద్ధికి, అభ్యున్నతికి విద్యార్థి సమాజం చేస్తున్న కృషికి చిహ్నంగా ఉంటుందని జాతీయ సేవా పథకం తీసుకరావడం జరిగింది. 1969 సెప్టెంబరు 24న అప్పటి కేంద్ర విద్యాశాఖ మంత్రి డాక్టర్ వి.కె.ఆర్.వి.రావు 37 విశ్వవిద్యాలయాలలో జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) కార్యక్రమాన్ని ప్రారంభించి, అన్ని రాష్ట్రాల ముఖ్య మంత్రులను ఈ పథకం అమలుకు సహాయం,సహకారాన్ని అడిగిగారు. విద్యార్థుల ప్రప్రథమ కర్తవ్యం విద్యాభ్యాసం. కానీ భావి భారతాన్ని నిర్ణయించవలసినది యువకులే. ప్రతి దేశ పురోభివృద్ధిలోనూ, ఉద్యమాలలోనూ విద్యార్థులు పాలు పంచుకుంటారు. ఒక్కొక్కసారి ఆవేశం ఎక్కువ కావచ్చు కానీ కల్లాకపటం తేలియని నిర్మల మనస్కులు వీరు. వీరు కూడా సంఘజీవులే, సంఘంలో భాగస్వాములే, కాబట్టి సంఘసేవ (సోషల్ సర్వీస్) వాళ్ళకి బాధ్యత ఉంది. విద్యాభ్యాసానికి ఆటంకాలు లేకుండా సంఘసేవ చేసే అవకాశాలున్నాయి. ఒక మనిషి మరొక మనిషికి సహకరించడం మానవతా లక్షణం. అదేవిధంగా మనం పదిమందిలో ఉన్నప్పుడు మనవల్ల ఆ పదిమందికి ప్రయోజనం వుండాలి- లేదా మనవల్ల మరొకరికి మేలు కలగాలి. ఆ విధంగా పరస్పర సహకారంగా, పరోపకారంగా, మంచిగా మెలగటమే సంఘసేవ. విద్యార్థుల్లో సామాజిక సేవా స్ఫూర్తిని పెంపొందించడంతోపాటు సమాజ శ్రేయస్సు కోసం పాటుపడే అవకాశాన్ని కల్పించడం ఎన్ఎస్ఎస్ ప్రధాన లక్ష్యం. విద్యార్థుల్లో స్వచ్ఛంద సేవను ప్రోత్సహించేందుకు, సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం రూపొందించబడింది. ఎన్ఎస్ఎస్ కార్యక్రమం రెండు భాగాలుగా విభజించబడింది: సాధారణ కార్యకలాపాలు మరియు ప్రత్యేక క్యాంపింగ్ కార్యక్రమాలు. సాధారణ కార్యకలాపాలలో వారంవారీ సమావేశాలు, సమాజ సేవ, సామాజిక సేవా ప్రాజెక్ట్‌లు ఉంటాయి. ప్రత్యేక క్యాంపింగ్ కార్యక్రమాలు సాధారణంగా 7 రోజుల పాటు నిర్వహించబడతాయి, ఈ సమయంలో విద్యార్థులు శుభ్రపరచడం, మొక్కల పెంపకం మరియు ఆరోగ్యం, పారిశుద్ధ్య కార్యక్రమాల వంటి సమాజ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

సూర్య వాస్తవం

## సంపాదకీయం



## బలపడుతున్న వాణిజ్య బంధాలు

భారత్-అమెరికా మధ్య రక్షణ, వాణిజ్య బంధం బలపడుతోంది. అమెరికాలో భారతీయులు ఎక్కువే. ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీ అభిమానులు చాలా మంది ఉన్నారు. వీరంతా మోదీ ఎప్పుడు అమెరికా వెళ్లినా ఘన స్వాగతం పలకడమే కాదు.. ఓ భారీ ఈవెంట్ కూడా నిర్వహిస్తుంటారు. తాజాగా ప్రధాని మోదీ 3 రోజుల పర్యటనకు అమెరికాకు వెళ్లడంతో.. ప్రవాసులంతా.. వేలాదిగా తరలివచ్చారు. లాంగ్ ఐలాండ్‌లో నస్సావు కొలీజియం స్టేడియం మొత్తం అభిమానులతో నిండిపోయింది. ఈ సందర్భంగా.. సుదీర్ఘ ప్రసంగం చేసిన ప్రధాని మోదీ.. ఇండియా ఎలా వేగంగా అభివృద్ధి చెందుతోందో తెలిపారు.ప్రధాని మోదీ రకరకాల అంశాలపై మాట్లాడారు. భారత్-అమెరికా సంబంధాలపై ముచ్చటించారు. అమెరికాలో భారతీయుల్ని మెచ్చుకున్నారు. వారే ఇండియాకి బ్రాండ్ అంబాసిడర్లు అని అన్నారు. వారి కారణంగానే ఇండియా-అమెరికా సంబంధాలు బలపడుతున్నాయని తెలిపారు. రెండు ప్రజాస్వామ్య దేశాల మధ్య వారధిని నిర్మించడంలో ప్రవాసుల పాత్రను మోదీ మెచ్చుకున్నారు. అందరికీ ఏఐ అంటే.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గుర్తొస్తుందన్న మోదీ.. తనకు మాత్రం ఏఐ అంటే అమెరికా-ఇండియా గుర్తొస్తాయని అన్నారు.ఈ క్రమంలోనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన కిల్లర్ డ్రోన్‌లను అమెరికా నుంచి భారత్ కొనుగోలు చేయనుంది. ఈ ఒప్పందాన్ని ప్రధాని నరేంద్ర మోదీ, అధ్యక్షుడు జో బిడెన్ ఖరారు చేశారు. భారతదేశం అమెరికా నుండి ఎంక్యూ-9బి (16 స్కై గార్డియన్, 15 సీ గార్డియన్) రిమోట్‌గా పైలట్ చేసే విమాన డ్రోన్‌లను కొనుగోలు చేయబోతోంది. ఈ డ్రోన్ల ధర దాదాపు 3 బిలియన్ డాలర్లు.గత ఏడాది జూన్‌లో, రక్షణ మంత్రిత్వ శాఖ అమెరికా నుండి గాలి నుండి ఉపరితల క్షిపణులు, లేజర్-గైడెడ్ బాంబులతో కూడిన ఎంక్యూ-9బి స్కై గార్డియన్, సీ గార్డియన్ సాయుధ డ్రోన్‌లను కొనుగోలు చేయడానికి ఆమోదించింది. భారత్-అమెరికా డిఫెన్స్ ఇండస్ట్రియల్ కోఆపరేషన్ రోడ్‌మ్యాప్‌ను మోదీ, బిడెన్ ప్రశంసించారు. ఈ రోడ్‌మ్యాప్ కింద, భారీ పరికరాలు, జెట్ ఇంజిన్‌లు, మందుగుండు సామగ్రి, గ్రౌండ్ మొబిలిటీ సిస్టమ్‌ల వంటి ఆయుధాల తయారీని చేర్చారు. ఈ ముఖ్యమైన సహకారంలో, లిక్విడ్ రోబోటిక్స్, భారత సముద్ర రక్షణ ఇంజనీరింగ్, సముద్ర భద్రతను పెంపొందించడానికి మానవరహిత ఉపరితల వాహనాల ఉత్పత్తికి కూడా ప్రాధాన్యత ఇవ్వనుంది.క్వాడ్ కాన్ఫరెన్స్ అనంతరం ఇరువురు నేతలూ ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇరువురు నేతలు భారత్-అమెరికా భాగస్వామ్యాన్ని చాలా పటిష్టంగా అభివర్ణించారు. పరస్పర ఆసక్తి ఉన్న రంగాల్లో ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని మరింతగా పెంచుకునేందుకు ఇరువురు నేతలు చర్చించారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంతో సహా ప్రపంచ, ప్రాంతీయ సమస్యలపై సమావేశంలో చర్చించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇటీవల మోదీ ఉక్రెయిన్ పర్యటనపై ద్వైపాక్షిక సమావేశంలో చర్చ జరిగింది., యుఎస్-ఇండియా సిఇఒ ఫోరమ్‌కు కో-చైర్‌గా ఉన్న రెండు కంపెనీలు లాక్‌హీడ్ మార్టిన్ మరియు టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ మధ్య సి-130జె సూపర్ హెర్క్యులస్ ఎయిర్‌క్రాఫ్ట్‌పై టీమ్ ఒప్పందాన్ని ఇరువురు నేతలు అభినందించారు. క్వాడ్ ఎవరికీ వ్యతిరేకం కాదనీ, ఇది అంతర్జాతీయ భద్రత, సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతకు మద్దతు ఇస్తుందని ప్రధాని మోదీ అన్నారు. దక్షిణ, తూర్పు చైనా సముద్రంలో వివాదాలలో నిమగ్నమై ఉన్న చైనాపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. అమెరికాలోని డెలావేర్‌లో జరుగుతున్న క్వాడ్ శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రపంచాన్ని ఉద్రిక్తతలు, సంఘర్షణలు చుట్టుముట్టిన సమయంలో ఈ సమావేశం జరుగుతుందన్నారు. అలాంటి పరిస్థితిలో భాగస్వామ్య ప్రజాస్వామ్య విలువల ఆధారంగదా క్వాడ్‌తో కలిసి పనిచేయడం మొత్తం మానవాళికి చాలా ముఖ్యమని చెప్పారు. 2021లో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అధ్యక్షతన జరిగిన తొలి క్వాడ్ సదస్సును ప్రధాని గుర్తుచేసుకున్నారు. చాలా తక్కువ సమయంలో క్వాడ్ దేశాలు సహకారాన్ని ప్రతి దిశలో విస్తరించాయని చెప్పారు. 2025లో ఈ సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇస్తుండటంతో ఎంతో సంతోషంగా ఉందన్నారు.అ-130 సూపర్ హెర్క్యులస్ ఎయిర్‌క్రాఫ్ట్‌ను నిర్వహించే భారత నౌకాదళం, గ్లోబల్ పార్టనర్‌ల సంసిద్ధతకు మద్దతుగా భారతదేశంలో కొత్త మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ సదుపాయాన్ని ఈ ఒప్పందం ఏర్పాటు చేస్తుంది. యుఎస్-ఇండియా రక్షణ, ఏరోస్పేస్ సహకారంలో ఇది ఒక ముఖ్యమైన దశ. ఇది ఇరుపక్షాల లోతైన వ్యూహాత్మక, సాంకేతిక భాగస్వామ్య సంబంధాలను ప్రతిబింబిస్తుంది.

## హైడ్రా ప్లస్ అవుతుందా.. మైనస్ అవుతుందా..!

**హైదరాబాద్-సూర్య వాస్తవం**

హైదరాబాద్ మహానగరం, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లోని చెరువులను, కుంటలను, నాలాలను, ప్రభుత్వ ఆస్తులను కాపాడాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా ఏర్పాటు చేసింది. దీనికి సీనియర్ ఐపీఎస్ రంగనాథ్‌ను కమిషనర్‌గా నియమించింది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో అక్రమంగా నిర్మించిన వారి గుండెల్లో హైడ్రా దడ పుట్టిస్తోంది. హైడ్రా వ్యవస్థ ఏర్పాటు నుంచే దూకుడుగా వెళ్తోంది. అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తోంది. ఇప్పటివరకు అలా.. వందలాది నిర్మాణాలను కూల్చివేయగా.. ప్రభుత్వానికి వెయ్యి ఎకరాలకు పైగా భూమిని రికవరీ చేశారు. పేద, ధనిక అనే తేడా లేకుండా అందరినీ ఒకే తీరులో చూస్తే అక్రమ కట్టడాలు కనిపిస్తే వాటిని కూల్చుతూ ముందుకు సాగుతోంది.ఇప్పటివరకు ఎలాంటి సిబ్బంది, ఎలాంటి అధికారాలు లేనప్పటికీ హైడ్రా ఓ స్థాయిలో దూసుకుపోయింది. తాజాగా.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హైడ్రాకు మరింత బలాన్ని చేకూర్చింది. నిన్నటి కేబినెట్‌లో హైడ్రాకు అడిషనల్ పవర్స్ ఇస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. దాంతో ఇప్పటికే ఎక్కడా తగ్గకుండా దూసుకెళ్తున్న హైడ్రా.. కేబినెట్ నిర్ణయంతో తన దూకుడును మరింత పెంచనుంది. ఇప్పుడు దానికి విస్తృత అధికారాలతో పాటు చట్టబద్ధతను కూడా ఇచ్చారు. చెరువులతోపాటు గ్రేటర్ పరిధిలోని అక్రమ నిర్మాణాలను తొలగించే వరకూ హైడ్రాకు విశేష అధికారాలు అలానే ఉంటాయని కేబినెట్ స్పష్టం చేసింది. అయితే.. కేబినెట్‌లో మరో నిర్ణయం తీసుకున్నారు. హైడ్రా పరిధిని ఔటర్ రింగ్ రోడ్డు లోపల 27 అర్బన్, లోకల్ బాడీలకు విస్తరించింది. 51 గ్రామపంచాయతీలను కూడా కోర్ అర్బన్‌లో విలీనం చేస్తూ నిర్ణయం తీసకున్నారు. అలాగే.. ఇప్పటివరకు కేవలం ఒక్క కమిషనర్ రంగనాథ్ మాత్రమే అన్నీతానై ఇదంతా నడిపించారు. కానీ.. తాజాగా ప్రభుత్వం అదనంగా సిబ్బందిని కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి హైడ్రా ఆపరేషన్స్ కోసం 150 మంది అధికారులతోపాటు 964 మంది ఔట్ సోర్సింగ్ సిబ్బందిని కేటాయించారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ..



హైడ్రా ఏర్పాటు నుంచి రేవంత్ రెడ్డి సర్కార్ పలు విమర్శలు, పలు ప్రశంసలు ఎదుర్కొంటోంది. హైడ్రా ఆపరేషన్స్ బాగుందని చాలా వరకు వినిపిస్తుండగా.. మరికొంత మంది నుంచి మాత్రం పేదల కడుపు కొట్టడానికే హైడ్రా తెచ్చారనే విమర్శలు వచ్చాయి. అయితే.. చాలా జిల్లాల నుంచి కూడా హైడ్రాను తమ జిల్లాల్లోనూ ఏర్పాటు చేయాలనే డిమాండ్ వినిపించింది. అటు పొరుగు రాష్ట్రమైన ఏపీ నేతల నుంచి కూడా హైడ్రా పై ప్రశంసలు వచ్చాయి. అందులోభాగంగానే తాజాగా.. రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాకు విశేషాధికారాలు కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది.

అయితే.. ఈ నిర్ణయంతో రేవంత్ రెడ్డి సర్కారుకు ప్లస్ కానుందా..? మైనస్ కానుందా..? అనే చర్చ సైతం జోరుగా నడుస్తోంది. పొలిటికల్ లీడర్లు హైడ్రాను ముందు నుంచీ వ్యతిరేకిస్తూ వస్తున్నారు. అటు బీఆర్ఎస్, ఇటు బీజేపీ సైతం హైడ్రాపై అసంతృప్తితోనే ఉన్నాయి. పర్మిషన్లు తీసుకున్న వారి ఇళ్లను ఎలా కూల్చివేస్తారంటే నిలదీస్తున్నారు. వీటన్నింటి నేపథ్యంలో ముందు ముందు హైడ్రా పనితీరు ఇంకా ఎలా ఉండబోతోంది..? వచ్చిన అధికారాలను ఎలా వినియోగించుకోబోతోందో అని ఆసక్తి నెలకొంది.

ఎవరేమనుకున్నా...

హైదరాబాద్ డిజాస్టర్ అండ్ రెస్పాన్స్ అస్సెట్స్ ఏర్పాటుతో చెరువులు, నాలాలు, కుంటలు ఆక్రమించి నిర్మించిన నిర్మాణాలను ఇప్పటికే అనేకమైన వాటిని కూల్చివేసింది. అయితే ఇంకా వందకు పైగా ఫిర్యాదులు హైడ్రా వద్ద ఉన్నాయి. ముఖ్యమైన భవనాలను నిర్మించి అక్కడ వ్యాపారాలు, విద్యాసంస్థలు నిర్వహిస్తున్నారు. కొన్ని చోట్ల ఆసుపత్రులు కూడా నిర్వహిస్తుండటంతో వాటిని కూడా కూల్చాలని రేవంత్ రెడ్డి హైడ్రా అధికారులను ఆదేశించారు. 169 మంది అదనపు సిబ్బందిని హైడ్రాకు కేటాయించడం వెనక కూడా రానున్న కాలంలో హైదరాబాద్ నగరంలో కూల్చివేతలు మరింతగా ఉంటాయాన్న సంకేతాలు పంపినట్లయింది. అసెంబ్లీ సమావేశాల్లో కూడా హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ ఆర్డినెన్స్ ను తెచ్చే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇప్పటికే అనేక కూల్చివేతలను చేపట్టి యాభై ఎకరాల ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్న హైడ్రా రానున్న కాలంలో మరింత స్పీడ్ పెంచే విధంగా అడుగులు వేయనున్నట్లు అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. రాజకీయ నేతల ఆక్రమణలను కూల్చివేతలను త్వరలో ప్రారంభిస్తారని తెలిసింది. విద్యాసంస్థలను మాత్రం ఏ ఏడాది వేసవి సెలవుల్లో కూల్చివేతలను చేపట్టాలని నిర్ణయించినట్లు సమాచారం. మధ్యలో అయితే విద్యార్థుల చదువుకు ఆటంకం ఏర్పడి విద్యాసంవత్సరం నష్టపోయే అవకాశముందని, తల్లిదండ్రుల నుంచి వ్యతిరేక వస్తుందని భావించి కొంత వెనకడుగు వేసింది. ఈ లోపు న్యాయస్థానంలో వేసిన కేసుల విషయంలోనూ హైడ్రా కొంత సమాచారం ఇచ్చి క్లియర్ చేసుకోవాలని భావిస్తుంది. సుప్రీంకోర్టు ఆదేశాలు కూడా ఉండటంతో కొంత విరామమిచ్చిన హైడ్రా చట్టపరంగా అన్ని క్లియర్ చేసుకున్న తర్వాతనే ముందుకు వెళ్లాలని రేవంత్ రెడ్డి ఆదేశించినట్లు తెలిసింది. ఇప్పటికే న్యాయపరమైన చిక్కులు తొలగించేందుకు న్యాయనిపుణులతో హైడ్రా అధికారులు చర్చిస్తున్నారు.

## జగన్ ఒంటరి..!

### జాతీయ పార్టీల నుంచి డోర్లు క్లోజ్



**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం**

ఏపీ ఎన్నికల్లో ఒంటరి పోరు చేసిన వైసీపీ చారిత్రక పరాజయాన్ని మూటగట్టుకుంది. ఓటమి తర్వాత సీనియర్లు పార్టీని వీడుతూ జగన్ ఒంటరి అవుతున్నారు. ఒక వైపు అక్రమాస్తుల కేసులు , మరో వైపు పార్టీ పునర్నిర్మాణం ఆయనకు పెను సవాల్‌గా మారాయి. ఉన్న కష్టాలకు తోడు శ్రీవారి లడ్డు వివాదం వైసీపీ మెడకు చుట్టుకుని ఆ పార్టీ ప్రతిష్టను మరింత దిగజారుస్తుంది. ఆ ఎఫెక్ట్‌తో జగన్ జాతీయ స్థాయిలో ఎవరి సపోర్ట్ లేకుండా ఒంటరి అయ్యే పరిస్థితి కనిపిస్తుంది. అదెలా అంటారా? మీరే చూడండి.సింహం సింగిల్‌గా వస్తుంది. ఆ సినిమా డైలాగ్‌ని వైసీపీ అధ్యక్షుడు జగన్ సైన్యం పదేపదే రిపీట్ చేస్తుంటుంది. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే జగన్ నిజంగానే ఒంటరి అయిపోతున్నట్లు కనిపిస్తుంది. రాష్ట్రంలో సీనియర్లు ఒకరొకరుగా గుడ్ బై చెపుతుండటంతో జగన్‌కు సీనియర్ పొలిటీషియన్లు కరువై.. సలహాదారులే మిగులుతారన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.అటు జాతీయ స్థాయిలోనూ ఇప్పుడున్న పరిస్థితుల్లో జగన్‌ను సపోర్ట్ చేసే పార్టీ కనిపించడం లేదు.. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించిపోతున్నాయని ఆరోపిస్తూ జగన్ ఢిల్లీ వెళ్లి ధర్నా చేశారు. అప్పుడాయనకు ఇండియా కూటమిలోని పెద్ద పార్టీలేవి మద్దతు పలకలేదు. జగన్‌కు కేంద్రంలో ఎన్డీయే కూటమి డోర్లు ఫ్రీజ్ అయిపోయిన పరిస్థితుల్లో.. ఆయన అప్పట్లో ఇండియా కూటమి తనకు మద్దతిస్తుందని భావించారు. అయితే అది జరగలేదు.తాజాగా వైసీపీ శ్రీవారి లడ్డులో కల్తీ నెయ్యి వ్యవహారానికి సంబంధించి ఉక్కిరిబిక్కిరి అవుతుంది. జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఆ మహాపరాధంపై హిందూ సమాజమంతా భగ్గు మంటుంది. దాన్ని డిఫెండ్ చేసుకోవడానికి వైసీపీ నానా పాట్లు పడుతుంది. అధికారంలో ఉన్నప్పుడు కేంద్రంలోని ఎన్డీఏ సర్కారుతో రహస్యంగా అంటకాగిన జగన్‌కు ఇప్పుడా పరిస్థితి లేదు. అందుకే ఆయన ఓటమి తర్వాత ఇండియా కూటమి వైపు చూశారుఅయితే ఇండియా కూటమిలో జగన్‌కి సొంత చెల్లెలు షర్మిలే పెద్ద స్పీడ్ బ్రేకర్‌గా మారారు. ఏపీలో బలోపేతం అవ్వాలని చూస్తున్న కాంగ్రెస్ మున్ముందు షర్మిలకు ప్రాధాన్యత తగ్గించి వైసీపీని విలీనం చేసుకోవడమూ? లేకపోతే కూటమిలో చేర్చుకోవడమో? చేస్తుందని భావించినా ఇప్పుడా పరిస్థితి లేకుండా పోయింది. శ్రీవారి లడ్డూ వివాదం జగన్ మెడకు చుట్టుకోవడంతో.. ఇండియా కూటమి ఆయన్ని చేర్చుకోవడం కాదు కదా.. కనీసం ఆ కూటమి పెద్దలు ఆయనకు అపాయింట్‌మెంట్ ఇచ్చే పరిస్థితి కూడా లేకుండా పోయింది. ఇప్పుడిప్పుడే పుంజుకుంటూ బీజేపీకి సవాలుగా మారుతున్న కాంగ్రెస్ పార్టీ వైసీపీని దగ్గర రానిచ్చే పరిస్థితే లేదు. త్వరలో అయిదు రాష్ట్రాల ఎన్నికలు జరగనున్నాయి. ఒకవైపు చూస్తే శ్రీవారి లడ్డూ వివాదంతో రాజకీయాలకు అతీతంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులంతా వైసీపీపై ఆగ్రహంతో రగిలిపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ వైసీపీ షేక్‌హ్యాండ్ ఇస్తే.. ఏం జరుగుతుందో ఆ పార్టీకి తెలియంది కాదువచ్చే 2029 నుంచి మన దేశంలో జమిలి ఎన్నికలు జరుగుతాయంటున్నారు. జమిలి ఎన్నికలు జరగడం అంటే దేశవ్యాప్తంగా కీలకమైన ప్రధాన జాతీయ పార్టీల ప్రాబల్యమే ఎన్నికలలో ఎక్కువగా కనిపిస్తుంది. అప్పుడు ప్రాంతీయ పార్టీలు అన్నీ తమ మనుగడకు ఏదో ఒక కూటమిని ఆశ్రయించాల్సి ఉంటుంది.. అయితే జగన్‌కి ఎన్డీఏ డోర్లు క్లోస్ అయిపోయాయి ఇప్పుడు హిందుత్వ సెటిమెంట్‌తో ఇండియా కూటమి గేట్లు ముట్టుకునే పరిస్థితి కూడా లేకుండా పోయింది. ఓవరాల్‌గా వైసీపీ సింగిల్‌గా మిగిలిపోవడం ఖాయమైంది.

## పత్తికొండ ప్రభుత్వాసుపత్రిలో స్వచ్ఛత హి సేవ



**పత్తికొండ (సూర్య వాస్తవం):** పత్తికొండ లోనీ ప్రభుత్వ వైద్యశాల లో మన భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చిన స్వచ్చత హి సేవ ఉచిత మెడికల్ క్యాంప్ కార్యక్రమం కు హాస్పిటల్ సూపరింటెడెంట్ డాక్టర్ కల్పన అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి పత్తికొండ అసెంబ్లీ కో కన్వీనర్ గోవర్ధన్ నాయుడు, బీజేవైఎం మజీ జిల్లా ప్రధాన కరణం నరేష్.గారు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు 174 మందికి స్వచత హి సేవా కార్యక్రమంలో భాగంగా ఉచిత పరీక్షలు చేసారు.

## ఇది మంచి ప్రభుత్వంలో పామిడి 1వ వార్డు అధ్యక్షుడు

**పామిడి రూరల్ - సూర్య వాస్తవం:** ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో గుంతకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పామిడి మండలం ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి సమన్వయకర్త ఆర్ ఆర్ రమేష్ ఆదేశాల మేరకు పామిడి నగర పంచాయతీ ఒకటో వార్డు అధ్యక్షుడు వలిపి రామాంజనేయులు ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం వందరోజుల పాలనలో ఉచిత గ్యాస్ సిలిండర్లు పింఛన్లు మరియు తదితర అంశాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు, కొండాపురం టిడిపి కార్యకర్తలు, ఒకటో వార్డ్ అధ్యక్ష వలిపి రామాంజనేయులు, పి.శ్రీరాములు, కే.సురేష్, కే.రామాంజనేయులు, శ్రీనివాసులు, బాలరాజు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## డాక్టర్ ఉమ్మర్ జన్మదిన వేడుకల్లో టీడీపీ తమ్ముళ్లు



**పామిడి- సూర్యవాస్తవం:** అనంతపురం జిల్లా మాజీ జెడ్పిటిసి చమన్ సాబ్ కుమారుడు డాక్టర్ ఉమ్మర్ జన్మదిన వేడుకకు పామిడి మాజీ మున్సిపల్ ఛైర్మన్ గౌస్ పీరా ఆధ్వర్యంలో అనంతపురం డాక్టర్ ఉమ్మర్ స్వగృహమునందు జన్మదిన వేడుకకు జరుపుకోవడం జరిగింది పామిడి టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. టీడీపీ సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ ఛైర్మన్ గౌస్ పీరా, వెంకటరమణ, శ్రీరాములు రంగనాయకులు శ్రీనివాసులు శివ తిమ్మప్ప, సర్మస్ వలి, తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు
## 138 వినతులు : జిల్లా ఎస్పీ



**అనంతపురం క్రైం- సూర్య వాస్తవం:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చిన పిటీషన్లను జవాబుదారీగా పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు.జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నాడు నిర్వహించిన " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" ( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రస్సల్ సిస్టం ) కు ప్రజల నుండీ 138 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాఎస్పీ ప్రజల నుండీ పిటీషన్లు స్వీకరించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజలు స్వేచ్ఛగా పిటీషన్లు అందజేశారు. ఎస్పీ గ పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడారు.లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి.ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి ప్రజల నుండీ పిటీషన్లు స్వీకరించారు.

## టీడీపీ కార్యకర్తను పరామర్శించిన వెంకట శివుడు యాదవ్

**పామిడి రూరల్- సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం పామిడి మండలం కట్టకిందపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం కార్యకర్త పోతుల మద్దిలేటి పాము కాటుకు గురై అనంతపురం పావని హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, ఆస్పత్రికి వెళ్లి వారిని పరామర్శించి ఆరోగ్య యోగక్షేమాలు తెలుసుకొని డాక్టర్ తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరడం జరిగింది. ఇందులో పాల్గొన్న టిడిపి కార్యకర్తలు, పెద్దిరెడ్డి, ఈశ్వరయ్య, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# రాష్ట్రాన్ని టిడిపి అభివృద్ధి చేస్తోంది : ఎమ్మెల్యే సునీత

**రాప్తాడు - సూర్య వాస్తవం :**
గ్రామాలను గాలికి వదిలేసి రైతాంగాన్ని నట్టేట ముంచి రాష్ట్రాన్ని వందేళ్లు వెనక్కి తీసుకెళ్లింది వైసిపి ప్రభుత్వం. 2024 టిడిపి హయాంలో ప్రతి గ్రామంలోనూ జరుగుతున్న అభివృద్ధి పనులను అభివృద్ధి కార్యక్రమాలను వైసిపి నాయకులు కళ్లారా చూడాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలియజేశారు. రాప్తాడు మండల పరిధిలోని ప్రసన్నాయపల్లి పంచాయతీ చిన్మయ నగర్ లో రూ.50 లక్షలు రాప్తాడు పంచాయతీలోని, మైనార్టీ కాలనీలో 43 లక్షలతో సీసీరోడ్లు, రూ.17 లక్షలతో డ్రైనేజీ పనులను రామినేపల్లిలో రూ.10 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అలాగే గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార మాసోత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు.అంగన్వాడీ ద్వారా అందుతున్న సేవల గురించి ఆరా తీశారు. చిన్నారుల చేత అక్షరాభ్యాసం,అన్నప్రాసన చేయించారు.ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మన టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నియోజకవర్గంలో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు, అభివృద్ధి కోసం రూ.25 కోట్లు తీసుకొచ్చామన్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు పనులు ప్రారంభమయ్యాయి అని తెలిపారు.





తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున ఊపందుకున్నాయి.పంచాతీలకు రూ.1,600 కోట్లు నిధులు విడుదల చేసినట్లు వివరించారు. రైతులకు ఉన్న బకాయిలు కూడా ఇప్పటికే చెల్లించామన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16 వేలకు పైగా ఉద్యోగాల కల్పన కోసం నోటిఫికేషన్ విడుదల చేసినట్లు వివరించారు. పింఛన్లు కూడా రూ.3వేల నుంచి రూ.4వేలకు పెంచాము. వికలాంగుల పింఛన్లు కూడా రెట్టింపు చేశామన్నారు. ఓవైపు సంక్షేమ కార్యక్రమాలతో పాటు మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలను కూడా పెద్ద ఎత్తున ముందుకు తీసుకెళుతున్నామన్నారు. త్వరలోనే మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు,ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు ఇంత మంచి చేస్తున్నాం కాబట్టి కార్యకర్తలు,నాయకులు ధైర్యంగా ఇంటింటికీ వెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి ధర్మవరపు మురళి ఎంపీడీవో సాల్మన్ రాజ్ ఐసిడిఎస్ సిడిపివో ధనలక్ష్మి సూపర్వైజర్ లు నాగరత్న, హేమలత టిడిపి కన్వీనర్ పంపు కొండప్ప కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు ఉప్పర శ్రీనివాసులు సర్పంచులు తిరుపాలు,శశికళ గంగలకుంట రమణ ఎస్సీ సెల్ ముత్యాలు రామాంజినమ్మ రామినేపల్లి లక్ష్మన్న నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఘోర రోడ్డు ప్రమాదం - భార్యాభర్తలు మృతి

**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం:** అనంతపురంలోని స్థానిక నేషనల్ పార్క్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరు దుర్మరణం పాలయ్యారు. పూర్తి వివరాల్లోకెళితే అనంతపురం నగరం నుంచి నాగర్ కోయిల్‌కు టమోటా లోడుతో వెళ్తున్న ఐచర్ వాహనం నేషనల్ పార్క్ సమీపంలోని బెంగళూరు హైదరాబాద్ జాతీయ రహదారిపై అదుపుతప్పి బోల్తా కొట్టింది. దీంతో ఐచర్ వాహనం పక్కనే వెళుతున్న ద్విచక్ర వాహనంపై పడడంతో మోటర్ బైక్ పై వెళుతున్న భార్య భర్తలు ఇద్దరు కూడా అక్కడికక్కడే మృతి చెందారు.బైక్ నడుపుతున్న వ్యక్తి తల, మొండెం వేరువేరుగా పడటంతో భయానక వాతావరణం కనిపించింది. మృతి చెందిన భార్యాభర్తలు గుత్తి మండలం హనుమంతు



రెడ్డిపల్లి గ్రామానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. జాతీయ రహదారిపై టమోటా లోడ్ తో వెళ్తున్న ఐచర్ వాహనం బోల్తా పడడంతో జాతీయ రహదారిపై కొద్దిసేపు ట్రాఫిక్ జామ్ అయింది. వెంటనే అలర్ట్ అయిన పోలీసులు ఐచర్ వాహనాన్ని పక్కకు తప్పించి రహదారిపై పడ్డ టమాటోలను టమాటో గుట్టలను పక్కకు తొలగించారు.మృతిచెందిన దంపతులను పోస్ట్ మార్టం నిమిత్తం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. టమాటా లోడ్తో వెళ్తున్న ఐచర్ వాహనం అదుపుతప్పడంతోనే ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు భావిస్తున్నారు.



# పోషకాహారంతోనే తల్లీబిడ్డలకు ఆరోగ్యం

**గుమ్మగట్ట - సూర్య వాస్తవం:** గుమ్మగట్ట మండలం గుమ్మగట్ట గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ అంజినమ్మ, ఆధ్వర్యంలో పౌష్టికహార కార్యక్రమం నిర్వహించారు. అందుబాటులో చౌకగా లభ్యమయ్యే ఆకు కూరలు, కాయగూరలు, పండ్లతోనే తల్లీబిడ్డలకు ఆరోగ్యభాగ్యం కలుగుతుందని పి .హెచ్. సి ఆది బయమ్మ ,అన్నారు. గుమ్మగట్ట మండల అంగన్వాడి కేంద్రంల సోమవారం ఏర్పాటు చేసిన పౌష్టికాహార మహెూత్సవం కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ అంజనమ్మ మాట్లాడుతూ గర్భం ధరించినప్పటి నుంచి ప్రసవం అయ్యే దాకా ఎటువంటి ఆహారం తీసుకోవాలో తెలిపారు. ప్రసవానంతరం కూడా తల్లీబిడ్డ ఎలాంటి పోషక పదార్థాలు తీసుకోవాల్సి ఉంటుందో వివరించారు. మన ప్రాంతంలోనే తక్కువ ధరకు దొరికే ఆకు కూరలు, కాయగూరలు, పండ్లు, పాలు, గుడ్లు క్రమం తప్పకుండా తీసుకుంటే సుఖ ప్రసవంతో పుట్టబోయే బిడ్డ, తల్లి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారవుతారని పేర్కొన్నారు. పుట్టిన బిడ్డకు కూడా ఎప్పుడెప్పుడు ఎలాంటి పోషక విలువలు కలిగిన అనుబంధ ఆహారం ఇవ్వాలో అందరికీ అర్థమయ్యేలా వివరించారు. ఇలా పోషక పదా ర్థాలు తీసుకుంటే ఆస్పత్రులకు వెళ్లాల్సిన అవసరమే ఉండదని స్పష్టం చేశారు. అనంతరం వివిధ రకాల పోషక పదార్థాలు కలిగిన పదార్థాలు ప్రదర్శించి వాటి ఉపయోగాలు విషాదీకరించారు. చివరగా గర్భిణులు,



బాలింతలు, చిన్నారు లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు మంజులమ్మ, చంద్రకళ, కామాక్షి,మహిళా పోలీస్ హేమలత, సదాశివ, పి.డి వన్నురప్ప హెల్పర్లు పాల్గొన్నారు.

# భూసేకరణ కోర్టు కేసులను సత్వరం పరిష్కరించాలి

### - జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

**అనంతపురం బ్యూరో -సూర్య వాస్తవం:**
జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణకు సంబంధించిన కోర్టు కేసులను సత్వరం పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ జాతీయ రహదారులు, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఏపీ సోలార్ పవర్ కార్పొరేషన్, ఏపీ ట్రాన్స్కో, రైల్వే - ఏపీఐఐసీ, తదితర ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణపై సంబంధిత శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్.హెచ్- 544డి, ఎన్.హెచ్ -42, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఏపీ సోలార్ పవర్ కార్పొరేషన్, ఏపీ ట్రాన్స్కో, రైల్వే- ఏపీఐఐసీకి సంబంధించిన భూసేకరణ, భూ కేటాయింపు ప్రక్రియను త్వరితగతిన చేపట్టాలన్నారు.

ఆయా ప్రాజెక్టుల కింద భూసేకరణలో నిర్లక్ష్యం వహించరాదన్నారు. ఆయా శాఖల అధికారుల మధ్య సమన్వయం ఉండాలని, భూసేకరణ సజావుగా నిర్వహించాలని, నివేదికలను సకాలంలో పంపించాలన్నారు. కోర్టు కేసులు



పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో ఆర్డీఓలు శ్రీనివాసులురెడ్డి, వసంతబాబు, ఆయా మండలాల తహసీల్దార్లు కలెక్టరేట్ జి-సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, నేషనల్ హైవే, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా దర్బార్‌లో వైకుంఠం ప్రభాకర్ చౌదరి

**అనంతపురం క్రైం -సూర్య వాస్తవం:** తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి సోమవారం ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తున్నామన్నారు. సమస్యలను విని సత్వరమే పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## సిమెంట్ రోడ్డు వేయండి...



**అనంతపురం టౌన్ -సూర్య వాస్తవం:** అనంతపురం పట్టణంలోని స్థానిక 49 వ డివిజన్ నందు ఇందిరా గాంధీ నగర్ నుండి ఆర్కేనగర్‌కు పోవు కచ్చా రోడ్డును సిమెంట్ రోడ్డుగా నిర్మించాలని సోమవారం నాడు ఇందిరా గాంధీ నగర్ కాలనీవాసులు స్థానిక మున్సిపల్ కార్యాలయం గ్రీవెన్స్‌లో ఎమ్మెల్యేకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ......గత 40 సంవత్సరాల నుండి రాకపోకలు సాగిస్తున్న రోడ్డును కొందరు కొన్నామని గత నాలుగు సంవత్సరాల క్రితం బండలు నాటటానికి ప్రయత్నిస్తే సిపిఎం పార్టీ వారి అండతో అడ్డుకోవడం జరిగిందని తెలిపారు .కానీ ప్రభుత్వం మారిన తర్వాత మళ్ళా ఆ రోడ్డున కొన్నామని కొందరు కహ వ్యక్తులు వచ్చి రోడ్డును కొలతలు చేస్తుండగా అడ్డుకోవడం జరిగిందని తెలిపారు. మున్సిపాలిటీ అధికారులకు గతంలో విన్నవించుకున్నప్పుడు రోడ్డుని వేస్తామని తెలిపారని కానీ రోడ్డు నిర్మించలేదని వాపోయారు. గత ఎన్నికల అప్పుడు ప్రస్తుత ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇందిరాగాంధీ నగర్ కు రాగ రోడ్డు సమస్యను పరిష్కరిస్తామంటే ఓట్లు వేస్తామని తెలుపగా ఆయన నేను గెలిచిన వెంటనే రోడ్డు నిర్మిస్తానని హామీ ఇచ్చాడని ఆ హామీని నిలబెట్టుకోవాలని కాలనీ వాసులు కోరారు. రోడ్డును నిర్మించకుంటే ప్రతిసారి ఎవరో ఒకరు వచ్చి రోడ్డును కొన్నామని చెప్పడం మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. కావున మున్సిపల్ అధికారులు, ఎమ్మెల్యే తక్షణమే ఇందిరానగర్ కాలనీకి ప్రధానంగా ఉన్న రోడ్డును నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర కార్యదర్శి రామిరెడ్డి, కాలనీవాసులు ప్రకాష్, నూరుల్లా, రాము, జగదీష్, లోకేష్, బండి సుబ్బన్న, మల్లికార్జున, గౌసియా, అరుణ, పద్మావతి, నారాయణమ్మ, దేవేంద్రమ్మ, మహేష్ ,చిన్ని కృష్ణుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎంహెచ్‌పిఎస్ మండల అధ్యక్షులుగా యనమల సురేంద్ర



**అనంతపురం సిటీ -సూర్య వాస్తవం:** మాదిగ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులుగా యనమల సురేంద్రను ఎన్నుకున్నారు. సోమవారం స్థానిక అంబేద్కర్ భవన్ లో ఎంహెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పసలూరి ఓబిలేసు, జిల్లా అధ్యక్షులు మదిగుబ్బ ఓబుళప్ప ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబిలేసు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నేటికీ మాదిగలు వివక్షకు గురవుతున్నారని, సరైన ఉపాధి లేక సతమతమౌతున్నారని వాపోయారు. విద్యార్థులకు సరైన వసతులు లేక విద్యను మధ్యలోనే ఆపేస్తున్నారని ఆవేధన చెందారు. గ్రామీణ ప్రాంతాలలో హరిజన వాడలలో ప్రభుత్వం డిజిటల్ గ్రంధాలయాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిరంజీవి, నారాయణ, ఆదినారాయణ, ఓబులు, సర్దానప్ప, విజయ్, పెద్దన్న, గంగన్న తదితరులు పాల్గొన్నారు.తహశీల్దార్ ను కలిసిన **నాయకులు:** ఎంహెచ్ పిఎస్ బృంధం తహశీల్దార్ లక్ష్మణాయక్ ను సోమవారం ఆయన కార్యాలయంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దళితుల సమస్యలపైన చర్చించారు. తహశీల్దార్ సానుకూలంగా స్పందించారు.

## కందుకూరు శివారెడ్డి హత్య కేసులో

# ఏడుగురికి జీవిత కాల కారాగార శిక్ష

### - శిక్ష పడిన వారిలో ఐదుగురు స్వయానా అన్నదమ్ములు. అందరూ రౌడీషీటర్లు

**అనంతపురం క్రైం -సూర్య వాస్తవం:**

అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామానికి చెందిన దెయ్యం శివారెడ్డి హత్య కేసులో 7 మందికి రెండు జీవిత కాలాల కఠిన కారాగార శిక్ష, ఒక్కొక్కరికి 10,000/- రూపాయల జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ సోమవారం సంచలన తీర్పు వెలువరించారు. ఈ కేసులోని ముద్దాయిలు తెలుగుదేశం పార్టీ వారు కావడం వలన జిల్లాలో ఈ కేసుకు రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది.కేసు పూర్వాపరాల్లోకి వెళితే, అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామానికి చెందిన దెయ్యం శివారెడ్డి(హతుడు) వ్యవసాయం చేసుకుంటూ గ్రామంలో శ్రీ మోక్షన్ పేరుతో ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ నడుపుకుంటూ ప్రశాంతంగా జీవనం చేస్తూ, వార్డు మెంబరుగా గెలిచి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకునిగా ఉంటూ మంచి పేరు సంపాదించుకున్నాడు. శివారెడ్డి హత్య జరగకముందు 5 నెలల క్రితం అనగా 15-10-2017 తేదీన కందుకూరు గ్రామంలో పీర్ల పండుగ జరిగింది. అదే గ్రామానికి చెందిన బోయ సాకే బాలకృష్ణ అతని కుటుంబ సభ్యులు పీర్ల పండుగ సందర్భంగా అలాయ్ (సావిసోన్)త్రొక్కుతున్నారు.

అదే సమయంలో శివారెడ్డి నీటి సరఫరా నిమిత్తం నీళ్ల ట్యాంక్ ఆటోను తీసుకొని గ్రామంలోకి వస్తుండగా, బాలకృష్ణ అతని తమ్ముళ్లు దారి ఇవ్వకుండా అడ్డుకొని శివారెడ్డి తో గొడవ పెట్టుకున్నారు. ఆ గొడవలో శివారెడ్డికి అతని తమ్ముడు నరసింహారెడ్డికి, బాలకృష్ణకు గాయాలైనాయి. ఆ గలాటా సందర్భంలో బాలకృష్ణ పంచ ఊడిపోయింది. డ్రాయర్ లేని కారణంగా అతనికి గ్రామంలో అవమానం జరిగింది. ఆ తర్వాత ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకున్నారు. తదనంతరం ఇరువర్గాలు రాజీ పడి లోక్ అదాలత్ ద్వారా కేసులు కొట్టి వేయించుకున్నారు. అయితే బాలకృష్ణ గ్రామంలో పీర్ల పండుగ రోజున తనకు జరిగిన అవమానాన్ని మనసులో పెట్టుకొని, కక్ష పెంచుకొని, శివారెడ్డిని చంపుతానని బాలకృష్ణ ప్రచారం చేసుకుంటూ అవకాశం కోసం ఎదురు చూస్తున్నాడనీ 30-03-2018 తేదీ సాయంత్రం 5:30 గంటల సమయంలో శివారెడ్డి అతని కుమారుడు భాను ప్రకాశ్ రెడ్డి వారి పొలంలో గడ్డి కోసుకొని దానిని మోటార్ సైకిల్ పై వేసుకొని, భాను ప్రకాశ్ రెడ్డి మోటార్ సైకిల్ నడుపుతుండగా శివారెడ్డి




మధ్యలో గడ్డి మోపు వేసుకొని ఇంటికి పోతుండగా, దారిలో అంకె భీముడు పొలం వద్ద బోయ సాకే బాలకృష్ణ అతని చిన్న తమ్ముడు విక్రం ఎదురుగా మోటార్ సైకిల్ లో వచ్చి ఆపగా, భాను ప్రకాశ్ రెడ్డి ఆపకుండా ముందుకు పోతుండగా, బాలకృష్ణ తమ్ముళు రమేష్, అశోక్ మరియు సూర్యనారాయణ అను వారు మరొక మోటార్ సైకిల్ పై వచ్చి భాను ప్రకాష్ రెడ్డి మోటార్ సైకిల్ ను గుద్దినారు. అప్పుడు భాను ప్రకాశ్ రెడ్డి, శివారెడ్డి క్రింద పడగా, బాలకృష్ణ, విక్రం, సూర్యనారాయణలు తమ వద్ద ఉన్న వేట కొడవళ్ళు తీసుకొని విచక్షణారహితంగా నరికినారు.

మా నాన్నను చంపొద్దని భాను ప్రకాష్ రెడ్డి వేడుకొనగా, అతనిని కూడా చంపేందుకు బాలకృష్ణ తమ్ముళ్లు బోయ సాకే భాస్కర్, సాకే విజయ్, బాలకృష్ణ కొడుకు సాకే హరి లు వేటకొడవల్లతో వెంటపడినారు. భాను ప్రకాష్ రెడ్డి అరుపులు విని ప్రక్క పొలంలో ఉన్న, భాను ప్రకాష్ రెడ్డి చిన్నాన్న నరసింహారెడ్డి, నాగిరెడ్డి, సతీష్ రెడ్డిలు అక్కడికి రాగానే సదరు వ్యక్తులు కేకలు వేసుకుంటూ మిమ్మల్ని కూడా చంపుతాం నా కొడుకుల్లారా అని అరుచుకుంటూ వేటకొడవళ్లతో పాటు మూడు మోటార్ సైకిల్లలో పారిపోయినారు. శివారెడ్డి తీవ్ర రక్త గాయాలతో అక్కడికక్కడే చనిపోయినాడు. భాను ప్రకాశ్ రెడ్డి ఇటుకలపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, అది క్రైమ్ నెంబర్. 26/2018 గా ఐపీసీ సెక్షన్ 147, 148, 307, 302 ఆర్/డబ్ల్యూ. 149 గా నమోదైనది.ఆ తర్వాత పోలీసులు కేసు దర్యాప్తు చేసి, చంపిన వారి పైన, వారికి ఆర్థికంగా సహాయం చేసి, ఆశ్రయం కల్పించిన వారిపైన మొత్తం 12 మందిపై ఐపీసీ సెక్షన్లు 147, 148, 120(బి), 307, 302, 109 ఆర్/. 149, మరియు ఆర్మ్స్ ఆక్ట్ సెక్షన్ 25 క్రింద చార్జిషీటు దాఖలు చేసినారు. అందులో సాకే విక్రం, సాకే హరి లు మైనర్లు కావడం వలన వారిపై జువెనైల్ కోర్టులో కేసు నడుస్తోంది. మిగిలిన 10 మందిపై బోయ సాకే బాలకృష్ణ/ఏ 1, బోయ సాకే రమేష్/ఏ 3, బోయ సాకే అశోక్/ఏ 4, బోయ సాకే భాస్కర్/ఏ 5, బోయ సాకే విజయ్ కుమార్/ఏ 6, తలారి సూర్యనారాయణ/ఏ 8, తలుపూరి మహేంద్ర/ఏ 9, బోయ సాకే ఓబులమ్మ/ఏ 10, బుక్కే ప్రభాకర్ నాయక్/ఏ 11, బొగ్గు ప్రసాద్/ఏ 12 అను వారిపై అనంతపురం జిల్లా సెషన్స్ కోర్టులో యస్‌సీ. 74/2022 గా కేసు నమోదై, ప్రాసిక్యూషన్ తరపున 12 మంది సాక్షులను విచారించగా, పై వారిలో 7 మందిపై 1) బోయ సాకే బాలకృష్ణ/ఏ 1, 2) బోయ సాకే రమేష్/ఏ 3, 3) బోయ సాకే అశోక్/ఏ 4, 4)బోయ సాకే భాస్కర్/ఏ 5,5)బోయ సాకే విజయ్ కుమార్ఏ 6,% 6) తలారి సూర్యనారాయణ /ఏ8, 7) తలుపూరి మహేంద్ర /ఏ 9 అను వారిపై నేరం ఋజువు కావడంతో వారికి రెండు జీవిత కాలాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ, ఒక్కొక్కరికి 10,000/- రూపాయల చొప్పున జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. శ్రీనివాస్ సోమవారం తీర్పు చెప్పారు. తక్కిన ముగ్గురిపై నేరం ఋజువు కానందున వారిపై కేసు కొట్టివేశారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరపున రాచమల్లు హరినాథ్ రెడ్డి వాదనలు వినిపించారు. కేసులో బలమైన సాక్షాలు సేకరించి ముద్దాయిలకు శిక్ష పడేలా అప్పటి డీఎస్పీ వెంకటరావ్, సీఐ రాజేంద్రనాథ్ యాదవ్ కృషి చేశారు.కోర్టు మానిటరింగ్ సిస్టం హెడ్ కానిస్టేబుల్ యస్.మల్లి రెడ్డి, కానిస్టేబుల్లు రామ్మోహన్, చంద్రమౌళి కోర్టు లైజన్ ఆఫీసర్ శ్రీనివాసులు సాక్షులను తీసుకురావడంలో గట్టిగా కృషి చేశారు. కాగా, ఈ కేసులో శిక్ష పడిన 6 మందిలో సూర్యనారాయణ మినహా తక్కిన వారంతా స్వయానా అన్నదమ్ములు కావడం, వారందరూ రౌడీషీటర్లు కావడం, పలు హత్య కేసులలో నిందితులుగా ఉండడం విశేషం. వీరందరూ తెలుగుదేశం పార్టీ వారు కావడం వలన ఈ కేసుకు జిల్లాలో రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది.

# రైతులకు పెట్టుబడి సాయం అందించాలి

### - ఉచిత పంటల భీమాను అమలు చేయాలి



**రాప్తాడు-సూర్యవాస్తవం:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఒత్తిడి చేయడం వలన గత వైసిపి ప్రభుత్వం వ్యవసాయం మోటార్లకు మీటర్లు పెట్టేందుకు జీవో నెంబర్ 22 తీసుకురావడంతో మన జిల్లాలో మీటర్లు పెట్టేందుకు అధికారులు చేసిన ప్రయత్నాలను రైతులు తిప్పి కొట్టిన విషయాన్ని ప్రస్తుత టిడిపి ప్రభుత్వం గుర్తు చేసుకోవాలని ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి పోతులయ్య పేర్కొన్నారు. రాప్తాడు మండల కేంద్రం నందు ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా రైతాంగ సమస్యల పరిష్కరించాలని డిప్యూటీ తాహసీల్దార్ సురేష్ కు వినతిపత్రం అందజేశారు అనంతరం రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ రైతుల పొలాల్లో మీటర్లు బిగించేందుకు తీసుకొచ్చిన జీవో నెంబర్ 22ను వెంటనే రద్దు చేయాలి.వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కొనసాగించాలి.కొంతమంది అధికారులు రైతులను భయపెట్టి వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించే విధానాన్ని తక్షణం నిలిపివేసి, జిల్లాలో రైతాంగాన్ని ఆదుకోవాలి.అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం రూ.20,000 వెంటనే ఇవ్వాలి. రైతులకు ఖరీఫ్ పెట్టుబడి సాయాన్ని వెంటనే అందించాలి.2023 ఖరీఫ్,రబీ ఇన్సూరెన్స్ ప్రకటించాలి. సమగ్ర ఉచిత పంటల భీమా అమలు చేయాలి. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వాలి. 2 లక్షల వరకు రైతు రుణాలు రద్దు చేయాలి.ప్రభుత్వమే టమోటా మార్కెట్ ఏర్పాటు చేసి టమోటా రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి. అన్ని రకాల ఎరువులు,పురుగు మందులు రైతు సేవా కేంద్రాలు,సహకార సంఘాల ద్వారా రైతులకు సబ్సిడీతో అందించాలని ఏపీ రైతు సంఘం డిమాండ్ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బి.చంద్ర శేఖర్ రెడ్డి ఎర్రిస్వామి పోతలయ్య నారాయణస్వామి జగదీష్ దేవరాజు రామాంజి రెడ్డి లక్ష్మీనారాయణ దండు శ్రీనివాసులు సుబ్బిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే

**పామిడి రూరల్ - సూర్యవాస్తవం :**

పామిడి మండలం కత్రిమల గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం లో సోమవారం గుంతకల్లు నియోజకవర్గ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మాజీ మార్కెట్ యార్డ్ ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం మరియు పథకాలను అందరికీ అందించేలా చర్యలు తీసుకోవడం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామవార్డు సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, తెలుగుదేశం, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్రిరిమల ప్రభాకర్, మాజీ ఎంపీపీ నారాయణస్వామి, గౌస్ పీరా,బొల్లు శ్రీనివాస్ రెడ్డి బొమ్మ మోహన్ సుంకప్ప సంజీవ్ కుమార్ నాలుగో వార్డు రవి, బీజేపీ,



నాయకులు యువమోర్చా జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, పూజారి లక్ష్మీదేవి అంజి నాయక్ జనసేన నాయకులు ధనుంజయ, కార్యకర్తలు, కత్రిమల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రైతాంగాన్ని ఆదుకోవడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రథమ ధ్యేయం

## - ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి



**పులివెందుల -సూర్య వాస్తవం:** వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రైతన్న సేవలో వ్యవసాయ శాఖ నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా "పొలం పిలుస్తుంది" అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతుంది ఇందులో భాగంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ...ప్రతి మంగళ, బుధవారం వ్యవసాయ అధికారులు, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారులు, అనుబంధ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల పొలాలను, రైతులను కలిసి రైతులు నాణ్యమైన అధిక దిగుబడులు పండించడానికి కావలసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అందజేయడం అదేవిధంగా ఆధునిక సాంకేతిక పరికరాలను ఉపయోగించే దిశగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా పండించిన ఉత్పత్తులకు సరైన మద్దతు ధర కల్పించే దిశగా మరియు ఆయా ఉత్పత్తులను సరైన మద్దతు ధరకు కొనుగోలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణకు రూపకల్పన చేస్తుందన్నార

# 'ఇది మంచి ప్రభుత్వం'పై అవగాహన



**పులివెందుల -సూర్య వాస్తవం:** పులివెందుల మున్సిపాలిటీలోని 13వ వార్డు కే వేలంవారి పల్లెలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు. కే వేలంవారిపల్లె సచివాలయ సిబ్బంది జనార్దన్ రెడ్డి, పురుషోత్తం, లతో పాటు కే వేలం వారి పల్లె టిడిపి నాయకులు సహదేవరెడ్డి, రోసమ నాయుడు మేకల విశ్వనాథ, నారాయణ తదితరులు పాల్గొని తెలుగుదేశం ప్రభుత్వం వచ్చి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించారు.

# బడుగు బలహీన వర్గాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

## -ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ

**చెన్నూరు-సూర్య వాస్తవం:**

బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి వారి సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలు తీసుకురావడం జరుగుతుందని, ఈ ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నదని ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ అన్నారు. సోమవారం గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ సిద్దిగారి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే" కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అవుతున్న సందర్భంగా ప్రభుత్వం ఈ వంద రోజులలో చేసినటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడగానే మెగా డీఎస్సీ తో పాటు, పెన్షన్ల పెంపు, అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇది పేద ప్రజల ప్రభుత్వమని ప్రజలకు మెరుగైన పాలన అందించడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. రాబోవు రోజులలో ప్రజలకు ఇచ్చిన హామీలను అన్నింటిని అధిగమించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

అలాగే ప్రజా అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ కో ఏఈ రామలింగారెడ్డి. కార్యదర్శి రామ సుబ్బారెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కల్లూరు విజయభాస్కర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఇంది రెడ్డి శివారెడ్డి, గుమ్మల్ల మల్లికార్జున రెడ్డి, ఆకుల ప్రసాద్ బాబు, షబ్బీర్, గ్రామ సచివాలయ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత

## - మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన సదస్సు



**మైదుకూరు -సూర్య వాస్తవం:**

మైదుకూరులోని వనిపెంట రోడ్ లో ఉన్నటువంటి శ్రీ బాలశివ యోగేంద్ర మహారాజ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్పీ సురేష్ బాబు ఆదేశాల మేరకు నేషనల్ సర్వీస్ స్కీమ్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వైస్ ప్రిన్సిపల్ భూమిరెడ్డి రవికళ్యాణ్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కడప జిల్లా వివిధ స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో వీరబ్రహ్మేంద్ర ఆశ్రమం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాలకొండయ్య, శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ జాన్ సెక్రెటరీ భూమిరెడ్డి రవి కళ్యాణ్, పుల్లగూర నారాయణమూర్తి సేవా సంస్థ ఉపేంద్ర ,విజయ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు గంజాయి, మత్తు, మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మాదకద్రవ్యాల నిర్మూలన పక్షోత్సవాలలో భాగంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవికళ్యాణ్, విజయ్ మాల కొండయ్య, ఉపేంద్ర మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు నిర్మూలన మనందరి బాధ్యత అని మత్తుకు యువత చిత్తు దేశ అభివృద్ధికి చేటువని మాదకద్రవ్యాలను నిర్మూలిద్దాం. అసాంఘిక



కార్యక్రమాలను అరికట్టాలని దేశాభివృద్ధికి తోడ్పడుదామంటూ యువత ఎక్కువగా మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని, దానివల్ల సమాజంలో అసాంఘిక కార్యకలాపాలు పెరుగుతున్నాయని తెలిపారు. మత్తులో ఉన్న యువకులు ఇతరులతో అసభ్యంగా ప్రవర్తించడం, దొంగతనాలు చేయడం మహిళలపై అగాధ్యాలు చేయడం వంటి ఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు. మాదకద్రవ్యాల సరఫరాదారులు మరియు వినియోగదారులు ఇద్దరూ శిక్షార్హులని, ప్రభుత్వ నార్కోటిక్స్ చట్టాలు ఈ విషయంలో చాలా కఠినంగా అమలవుతున్నాయని తెలిపారు. మత్తు పదార్థాలకు బానిసైన విద్యార్థులు, యువత చదువును నిర్లక్ష్యం చేస్తూ తమ భవిష్యత్తును చీకట్లో నెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాల ప్రభావంతో అనారోగ్య సమస్యలు, మానసిక సమస్యలు, మరియు వ్యక్తిత్వ వికాసంలో మార్పులు రావడం వల్ల వారి జీవితాలు దారుణంగా మారిపోతున్నాయని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, నైతిక విలువలు పెంచుకొని మంచి నడవడికలను పెంపొందించుకోవాలని, సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని విద్యార్థులు తమ జీవితంలో ఉన్న లక్ష్యాలను సాధించడంలో మత్తు పదార్థాలు పెద్ద అడ్డంకిగా నిలుస్తాయని ఈ అవగాహన సదస్సు ద్వారా విద్యార్థులకు గంజాయి, మత్తు, మరియు మాదకద్రవ్యాల ధ్వంసకారి ప్రభావాలను వివరించడంతో పాటు, ఈ పదార్థాలకు దూరంగా ఉండడంలో సమాజానికి, కుటుంబాలకు వారు అందించే ప్రాముఖ్యతను వివరించారు. అలాగే మత్తు పానీయాలు అస్సాంఘిక కార్యక్రమాలను నిర్మూలనపై విద్యార్థులతో ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



# కూటమి ప్రభుత్వానికి వంద రోజుల్లో వంద మార్కులు

## - తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సయ్యద్ మెహతాజ్ బేగం

**రైల్వే కోడూరు -సూర్య వాస్తవం:**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సయ్యద్ మెహతాజ్ బేగం రైల్వే కోడూరులో విలేకరులతో మాట్లాడుతూ సంక్షోభంలోనూ సంక్షేమం అందించి అభివృద్ధికి రెక్కలు తొడిగి మొదటి వంద రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించుకుంటుంది, కూటమి ప్రభుత్వం అని ఆమె తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అధికారం చేపట్టి నప్పటి నుంచి ఈ వంద రోజుల్లో ప్రజలు మెచ్చిన కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టడం నిరుద్యోగ యువతలో ఆనందాన్ని నింపింది. పెన్షన్లు ఒకేసారి 1000 రూపాయలు పెంచి 4 వేల రూపాయలు ఇవ్వడం ఒకటైతే మొదటి నెల ఒకరికి రూపాయలు 7000 చొప్పున ఒకేరోజు 65. 18 లక్షల మందికి ఇంటింటికి వెళ్లి4, 408 కోట్లు పంపిణీ చేయడం దేశంలోనే ఒక తిరుగులేని సంక్షేమ చరిత్ర.1674.47 కోట్ల రూపాయలతో ధాన్యం కొనుగోలు బకాయిలను చెల్లించి అన్నదాతను ఆదుకున్నారు. స్థానిక సంస్థలకు ఒక వెయ్యి 452 కోట్ల



రూపాయలు ఇచ్చి పంచాయితీలకు ప్రాణం పోశారు. పేదల కోసం రాష్ట్రవ్యాప్తంగా కేవలం ఐదు రూపాయలతోనే ఆకలి తీర్చే 175 అన్నా క్యాంటీన్లను పున ప్రారంభించి పేదల ఆకలి తీర్చే ఆపదలను అక్కువాడిగా చంద్రబాబు చరిత్రను మళ్ళీ తిరగ రాశారు. ప్రజలకు నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దుచేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించారు. విజయవాడ నగరం వరదలలో విలవిల ఆడుతున్నప్పుడు పది రోజులు పాటు బస్సులో ఉండి నిద్రాహారాలు మాని ప్రజలను ఓ తండ్రిగా కాపాడుకున్నారు. పాలన గురించి ప్రజలు హర్షద్వానాలు వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

## - మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి



**పులివెందుల -సూర్య వాస్తవం:** వేముల ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్సీ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి( బీటెక్ రవి) పేర్కొన్నారు. సోమవారం గొల్లలాగూడూరులో ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా పథకాలను అమలు చేస్తూ ప్రజల అభ్యున్నతికి దోహదపడుతుందన్నారు. ముఖ్యంగా ఎన్నికల హామీల భాగంగా మెగా డీఎస్సీ తో 16,437 పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టడం జరిగింది అన్నారు. అదేవిధంగా పింఛన్లను ఒకేసారి ఒక వెయ్యి రూపాయలు పెంచి 4000 రూపాయలకు ఇవ్వడం జరిగింది అన్నారు.పేదల కోసం ఐదు రూపాయలకే అన్న క్యాంటీన్ను పునర్ ప్రారంభించడం జరిగిందన్నారు. ఇటీవల విజయవాడ నగరంలో జరిగిన వరదల సమయంలో సీఎం చంద్రబాబు నాయుడు అక్కడే 10 రోజుల పాటు అక్కడే ఉండి వారి ఇబ్బందులను గుర్తించి పరిష్కరించిన నాయకుడు సీఎం అన్నారు. వందరోజుల పాలనలో సీఎంతో పాటు నాయకులు సైతం ప్రజలకు అందుబాటులో ఉండి వారి అభ్యున్నతికి కృషి చేయడం జరుగు తుందన్నారు. అనంతరం గొల్లలాగూడూరులో ఇంటింటికి వెళ్లి వందరోజుల పాలనపై ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను అందజేసి చేసిన అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యాక్షుడు వేముల మండలం పేర్ల ఫార్థ సారధి రెడ్డి, వేముల మండలం ఎంపీడీవో శ్రీకాంత్ రెడ్డి, తహసిల్దార్ ఇందిరా రాణి, టిడిపి నాయకులు, బ్రాహ్మయ్య శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల డిఐ నగరికి బదిలీ

## - ఇప్పుడైనా నగరిలో విధులు నిర్వహించేనా!



**పులివెందుల -సూర్యవాస్తవం :** పులివెందుల పట్టణంలోని ఆర్డీవో కార్యాల యంలో డిఐగా విధులు నిర్వహిస్తున్న కే.నాగరాజు డిఐగా నగరికి బదిలీ అయ్యారు. అయితే నాగరాజు సర్వేయర్ గా ఉన్నప్పటి నుంచి పులివెందుల నియోజకవర్గం వదిలి వెళ్ళింది లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆయన ఎక్కడికి బదిలీ అయినా తన రాజకీయ పలుకుబడితో మళ్ళీ పులివెందుల నియోజకవర్గం లోని ఏదో ఒక మండలానికి వచ్చి విధులు నిర్వహించేవారు. ఇతర జిల్లాలకు బదిలీ అయితే డిప్యూటేషన్ పై పులివెందుల నియోజకవర్గానికి వచ్చేవారు. గతంలో వైసిపి ప్రభుత్వం లోను నాగరాజు సర్వేయర్ నుంచి డిఐగా పదోన్నతి వచ్చినప్పటికీ తన రాజకీయ పలుకుబడితో మళ్ళీ పులివెందుల నియోజకవర్గంలోని ఆర్డిఓ కార్యాలయంలోని విధులు నిర్వహించటం విశేషం అయితే ప్రస్తుతం ఆయనకు చిత్తూరు జిల్లా నగరికి బదిలీ అయింది. అయితే ప్రస్తుతం ఇది పులివెందులలో చర్చనీయాంశంగా మారింది. డిఐ నాగరాజు నగరికి వెళ్లి విధులు నిర్వహిస్తారా లేక మళ్ళీ తన రాజకీయ పలకబడితో పులివెందులకే వస్తారా అన్న చర్చ అటు ప్రజలతోపాటు ఇటు ఆయన సహచర ఉద్యోగులలోను ఉంది.

# క్యాన్సర్ బాధితురాలికి ఆపన్నహస్తం అందించండి

**ఐరాల - సూర్య వాస్తవం :** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజవర్గం ఐరాల మండలంలో రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం భర్త పుట్టు వికలాంగుడు చేతికొచ్చిన బిడ్డలు ప్రభుత్వ కళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్నారు. ఇద్దరు కుమారులు ఉన్నప్పటికీ ఆకుటుంబానికి అన్నీ తానై కూలీ పనులు చేసుకుని కుటుంబ భారం మోసింది. ఆతల్లి నేడు క్యాన్సర్ బారిన పడి రోజులు లెక్కపెడుతోంది. కటిక పేదలకు ఖరీదైన రోగం వస్తే ఏం చెయ్యాలో తెలియక తిరుపతి లోని టాటా క్యాన్సర్ ఆసుపత్రిలో అచేతనంగా పడి చికిత్స పొందుతున్న ఒక మహిళ దీన గాద కంటతడి పెట్టించే ఈ సంఘటన సాటి మనిషికి ఆపన్న హస్తం అందించి ఆదుకుంటారని ఆశిస్తోంది.బాదితులు తెలిపిన వివరాల మేరకుఐరాల మండలం , పొలకల పంచాయతీ పొలకలరెడ్డి వారిపల్లి దళితవాడ లో రజని(37), మునిరాజ అనే దంపతులు నివసిస్తున్నారు. రజని భర్త మునిరాజ పుట్టినప్పటినుండి మూగ, చెవుడు సమస్యలతో పూర్తి వికలాంగుడిగా జీవిస్తున్నాడు. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు.వీరిలో పెద్ద కుమారుడు మోహన్ డిగ్రీ



మొదటి సంవత్సరం తిరుపతిలోని ఎస్. జీ. ఎస్. ఆర్ట్స్ కలశాలలో చదువుతున్నాడు. రెండవ కుమారుడు వంశి ఐరాల జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువు తున్నాడు. కూలీ పనులు చేసుకుని ఈ కుటుంబం జీవించేది. ఈ నేపథ్యంలో రజని ప్రాణాంతక వ్యాధితో భాధపడుతూ రోజుల లెక్క పెడుతోంది. తనకు వచ్చిన జబ్బుకు వైద్యం చేయించుకోలేక కుటుంబ పోషణ, పిల్లల చదువులు అర్ధాంతరంగా ఆగిపోయి అవేదన చెందుతున్నారు. వీరి కష్టాన్ని చూసి చలించిన గ్రామస్తులు తమకు తోచిన సాయం అందించి వైద్య పరంగా అవసరమైన సలహాలు ఇచ్చి సహకరిస్తున్నారు. అలాగే మనసున్న దాతలు ఈ కుటుంబాన్ని అదుకుని మరింత ధైర్యాన్ని ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు. సహాయం చెయ్యగలిగిన దాతలు సి.రజని,అకౌంట్ నెంబరు -34751850188,ఎస్. బి. ఐ. పొలకల బ్రాంచ్,ఐ ఎఫ్ ఎస్ సి బీ 0006515,ఫోన్ పే నెంబం:9573829003కు పంపాలని కోరారు.



## చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ను

# రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలబెడతాం

### - ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరు- సూర్య వాస్తవం :** చిత్తూరు నగరంలోని 5వ వార్డు సాంబయ్య కండ్రిగలో గురజాల జగన్ మోహన్ అధ్యక్షతన కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలనా ప్రగతికి నిదర్శనంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హైటెక్ సిటీ నిర్మించి ఎంతో మంది రైతుల భూములకు విలువ పెంచడంతో పాటు నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దే అన్నారు. ఆంధ్ర





రాష్ట్రం అభివృద్ధికి ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. అదే తరహాలో చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి కొత్తగా వచ్చిన కమిషనర్ నరసింహ ప్రసాద్ ఆధ్వర్యంలో మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ల సహకారంతో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలపడానికి కృషి చేస్తానన్నారు. నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను నెరవేర్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద రావు, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎంపీ శ్రీమతి దుర్గా రామకృష్ణ, మాజీ మేయర్ కఠారి హేమలత, పలువురు టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఉద్యాన రైతులకు సబ్సిడీ ద్వారా

# వ్యవసాయ పరికరాలు, ఉపకరణాలు

### - వివిధ పథకాల పోస్టర్ విడుదల చేసిన కలెక్టర్

**చిత్తూరు- సూర్య వాస్తవం:** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన రైతులకు ఎం ఐ డి హెచ్, ఆర్ కె వి వై ద్వారా సబ్సిడీ కింద వ్యవసాయ పరికరాలు, ఉపకరణాలను అందించి ప్రోత్సహించడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా సచివాలయం లోని నూతన సమావేశపు మందిరం నందు జిల్లా కలెక్టర్ ఉద్యాన శాఖ పోస్టర్ లను జేసి జి.విద్యాధరి, ట్రైనింగ్ కలెక్టర్ హిమవంశీ, జిల్లా వ్యవసాయ, ఉద్యాన శాఖాధికారి, ఏ పి ఎం ఐ పి పిడి మురళీ కృష్ణ, మధు సూదన్ రెడ్డి, బాలసుబ్రహ్మణ్యం, సిపిఓ సాంబ శివ రెడ్డి లతో కలసి విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యాన శాఖ అమలు చేస్తున్న వివిధ పథకాలైన ఎంఐడిహెచ్, రాష్ట్రీయ కృషి విజ్ఞాన్ యోజన, ఆయిల్ పంప్ పథకాలలో రైతులకు ఆర్థికంగా సహాయం అందించే సబ్సిడీ వివరాలను వివరిస్తూ పోస్టర్లు విడుదలచేయడమైనదన్నారు. ఉద్యాన శాఖ ద్వారా ఉద్యాన సమగ్రాభివృద్ధి మిషన్ (ఎం ఐ డి హెచ్) లో భాగంగా పండ్ల, పూల తోటల, కూరగాయల విస్తరణ పథకం, విదేశీ, సాంప్రదాయ విస్తరణ పథకాలకు 40 శాతం, ఫారం పాండ్ల ఏర్పాటుకు 50 శాతం సబ్సిడీ అందించడం జరుగుతుందన్నారు. దీనితో పాటు పాలీ



హౌస్ లు, షెడ్ నెట్ హౌస్ లు, మల్చింగ్ ఏర్పాటుకు 50 శాతం సబ్సిడీ ఇచ్చి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.ఫారం మెకనైజేషన్ కింద చిన్న ట్రాక్టర్ లు, పవర్ టిల్లర్లు, తైవాన్ స్ప్రేయర్లు, ట్రాక్టర్ మౌల్డెడ్ స్ప్రేయర్లకు 45-50 శాతం సబ్సిడీ అందించడం జరుగుతుందన్నారు. పండ్ల కోతల అనంతరం జరిగే నష్టాలను నివారించుకోవడానికి ఉపయోగకరమైన ప్యాక్ హౌస్ లను 50 శాతం సబ్సిడీతో మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ పోస్టర్లు రైతుల ఉపయోగార్థం సబ్సిడీ శాతం, సబ్సిడీ మొత్తం వివరాలు తెలిపేలా ప్రతి రైతు సేవా కేంద్రం, ఉద్యాన అధికారుల కార్యాలయం, అగ్రికల్చర్ అధికారి వారి కార్యాలయాలలో, ఎంపిడిఓ కార్యాలయాల్లో నోటిస్ బోర్డులో ఉంచడం జరుగుతుందన్నారు.

# వేగంగా పీజీఆర్ఎస్ వినతుల పరిష్కారం



**చిత్తూరు- సూర్య వాస్తవం :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీ ఆర్ఎస్) ద్వారా ప్రజలు అందించే వినతులను వేగంగా పరిష్కరించాలని నగర కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ చెప్పారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని" నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

పీజీఆర్ఎస్ లో భాగంగా అందే వినతులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఇప్పటివరకు అందిన వినతుల పరిష్కారంపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. సోమవారం నాటి కార్యక్రమంలో ప్రజారోగ్య విభాగం -3, ఇంజనీరింగ్ -3, రెవెన్యూ -1 చొప్పున మొత్తం ఏడు ఫిర్యాదులు అందాయి. కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఎ.ప్రసాద్, ఎంఈ గోమతి, మేనేజర్ గోపాలకృష్ణ వర్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# అర్జీదారుల సమస్యలపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలి

### -జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు- సూర్యా వాస్తవం:** చిత్తూరు జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో భాగంగా అర్జీ దారుల నుండి ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐ ఏ ఎస్. చిత్తూరు కలెక్టరేట్ లో నూతన సమావేశపు మందిరంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంను నిర్వహిస్తున్న జిల్లా యంత్రాంగం. అర్జీదారుల సమస్యలను ఆలకిస్తూ... సంబంధిత జిల్లా అధికారులకు అర్జీల పరిష్కారం నిమిత్తం తగు సూచనలు జారీ చేస్తూ.. రెవిన్యూ సమస్యలపై సంబంధిత తహసిల్దార్ తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మరియు ఫోన్ ద్వారా మాట్లాడుతూ....అర్జీ దారుల సమస్య లపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇస్తున్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్..జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి , ట్రైనీ కలెక్టర్ హిమ వంశీ, డిఆర్ఓ బి.పుల్లయ్య, డ్వామా పిడి ఎన్.రాజశేఖర్‌లు ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తున్నారు. పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం కార్యక్రమానికి వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 115ను రద్దు చేయండి

### - ఏపీ హంస మహిళ విభాగం జిల్లా కార్యదర్శి రోహిణి డిమాండ్

### - జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం ఎదుట ఏఎన్ఎంలు, జిఎన్ఎమ్ ల ధర్నా



**చిత్తూరు- సూర్య వాస్తవం :** తమ బదిలీలు, పదోన్నతులకు ఆటకం కలిగిస్తున్న జీవో నెంబర్ - 115 ను వెంటనే రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ హెల్త్ అండ్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ ( ఏపీ హంస ) మహిళా విభాగం జిల్లా కార్యదర్శి పి.రోహిణి డిమాండ్ చేశారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లాలోని పలువురు ఏఎన్ఎంలు, జిఎన్ఏంలు, ఎన్ హెచ్ఎంలు, ఏఎన్ఎంలు స్థానిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రోహిణి మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల ఏర్పాటు చేసిన సందర్భంగా మిగులు సిబ్బందిగా పరిగణించి జిల్లాలోని 194 మంది ఏఎన్ఎంలను జిఎన్ఎం కోర్సులను చదవాలంటూ జీవో నెంబర్ 115 విడుదల చేసిందన్నారు. సంబంధిత జీవో కింద జిఎన్ఎమ్ కోర్స్ చేస్తున్న తమకు ప్రభుత్వం నెలకు రూ 5 వేలు చొప్పున పారితోషకం చెల్లించిందన్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది మార్చి నెలలో జిఎన్ఎం కోర్సు పూర్తి చేసుకున్న తమను ఆదనపు పారితోషకం ఇవ్వకుండా పని చేయించుకుంటూ ఉందని ఆరోపించారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి తమ పారితోషకాన్ని రూ 10 వేలకు పెంచి అన్ని అర్హతలున్న వారు ఐచ్ఛికంగా పాత స్థానాల్లో ఏఎన్ఎంలుగా లేదా జీఎన్ఎంలుగా కొనసాగేందుకు అవకాశం కల్పించాలని కోరారు. అదే విధంగా నేషనల్ హెల్త్ మిషన్ గ్రేడ్ - 2 ఏఎన్ఎంల సర్వీసులను క్రమబద్ధీకరించి సూపర్వైజర్, ఎంఎస్ డబ్ల్యూ, డిహెచ్ఈలుగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ప్రభావతిదేవికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జిఎన్ఎమ్ లు, గ్రేడ్ - 2 ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## టెక్ హోండా ఛాంపియన్‌గా

# చిత్తూరు నారాయణ విద్యార్థి

**బంగారుపాలెం -సూర్య వాస్తవం :** కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో జరిగిన టెక్ హోండా ఛాంపియన్ షిప్ పోటీల్లో చిత్తూరు లోని గిరింపేట నారాయణ విద్యాసంస్థలు చెందిన జేభా అనే విద్యార్థి ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం నిలిచి బంగారు పతకం సాధించింది. నారాయణ ఆంగ్ల మధ్యమ పాఠశాల యందు 4వ తరగతి చదివుతుంది. ఈ సందర్భంగా ఏజీఎం రవీంద్ర పని కుమార్, ప్రిన్సిపల్ వేదవతి, ఆర్ ఐ ప్రసాద్,ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు బోధన బోధ నేతల సిబ్బంది పాల్గొని విద్యార్థిని మెచ్చుకున్నారు.



# దేవరపై ఆగని ట్రోలింగ్..!

హైదరాబాద్-సూర్య వాస్తవం

దేవర.. జూనియర్ ఎన్టీఆర్ అప్‌కమింగ్ మూవీ. ఇప్పటికే ట్రైలర్ రిలీజ్ అయి వ్యూస్‌లో సరికొత్త ట్రెండ్‌ను క్రియేట్ చేస్తున్నాయి. మామూలుగానే ఎన్టీఆర్ మూవీ అంటే అంచనాలు పీక్స్‌లో ఉంటాయి.నెట్టింట్లోకి వచ్చేసిన ట్రైలర్‌పై రియాక్షన్స్ ఏంటి?ఎక్కడో కొడుతుంది శీనా.. ఏంటి ఈ వెటకారం అనుకుంటున్నారా? దేవర ట్రైలర్ చూసిన వారంతా లోలోపల ఎక్కడో అనుకుంటున్న మాట ఇది. అందుకే ఇప్పుడు ఈ మూవీకి సంబంధించి విపరీతమైన ట్రోలింగ్ మొదలైంది. ఈ నెల 27న వరల్డ్‌వైడ్‌గా థియేటర్లలోకి రానుంది ఈ పాన్ ఇండియా మూవీ. వీఎఫ్ఎక్స్ బాలేదంటారు కొందరు. ఆంధ్రావాల టూ అంటారు మరికొందరు. అసలు ఎన్టీఆర్ లుకే బాగాలేదంటారు ఇంకొందరు. పాటలు కాపీ అంటారు.. డాన్స్ స్టెప్స్ కూడా కాపీ అంటారు. ఇలా ఒక్కొక్కరు ఒక్కోలా రియాక్ట్ అవుతున్నారు. ఇదే ఇప్పుడు ఫిల్మ్ సర్కిల్‌లో హాట్ టాపిక్. ఇంత నెగటివ్ ట్రోలింగ్ మధ్య సినిమా హిట్ అవుతుందా? ఫట్ అవుతుందా? అస్సలు అర్థం కాని సిట్యూవేషన్‌లో ఉన్నారు ఎన్టీఆర్ ఫ్యాన్స్.సినిమా ఇప్పటికే సెన్సార్ పూర్తి చేసుకుంది. మొత్తం 2 గంటల 58 నిమిషాల డ్యూరేషన్ ఉంది. ఇక దేవర మూవీ బడ్జెట్ వచ్చేసి రూ.350 నుంచి రూ.400 కోట్లు. ఇందులో హీరో రెమ్యూనరేషన్.. అంటే మన ఎన్టీఆర్ తీసుకునేది వంద నుంచి 120 కోట్ల మధ్య ఉందని ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది. హీరోయిన్ జాహ్నవీ కపూర్ 6 నుంచి 8 కోట్లు చార్జ్ చేస్తున్నారు. ఇక్కడే ఆల్‌మోస్ట్ సగం బడ్జెట్ అయిపోయింది.ఇదంతా పక్కన పెడితే ఇప్పుడీ మూవీ బిజినెస్‌పై కాస్త డౌట్స్ మొదలయ్యాయట. దేవర సిట్యూవేషన్ ట్రైలర్‌కు ముందు.. ట్రైలర్‌కు తర్వాత అన్నట్టుగా ఉంది అని టాక్. ఎందుకంటే చాలా మందికి ట్రైలర్ నచ్చలేదు.. అందుకే ట్రోలర్స్ ఓ ఆట ఆడుకుంటున్నారు. ఈ మూవీ డైరెక్టర్ కొరటాల శివపై కూడా విరుచుకుపడుతున్నారు. నిజానికి కొరటాల లాస్ట్ మూవీ ఆచార్యపై కూడా ఇలానే ట్రోలింగ్ జరిగింది. ఈ ట్రోల్‌కు తగ్గట్టుగానే ఆ మూవీ కూడా పాదఘట్టమైంది. మెగాస్టార్ హిస్టరీలో మెగా ఫ్లాప్‌గా మిగిలిందిఇక దేవరపై ఇంత నెగిటివిటి రావడానికి ఇంకా అనేక కారణాలు కూడా కనిపిస్తున్నాయి. రాజమౌళి డైరెక్షన్‌లో పనిచేసిన హీరోలకు ఆ తర్వాత హిట్ పడటం అంత ఈజీ కాదన్న టాక్ ఉండనే ఉంది. రాజమౌళి హీరోలకు సరైన హిట్ పడాలంటే కనీసం నాలుగైదు సినిమాల సమయం పడుతుంది. ఇప్పటికే ఈ విషయం అనేక సార్లు రుజువు కూడా అయ్యింది. ఇప్పుడీ ట్రెండ్‌ను ఎన్టీఆర్ కూడా కంటిన్యూ చేస్తారని వినిస్తోంది. ఎన్టీఆర్ డబుల్ యాక్షన్ ఇప్పటి వరకు మూడు సార్లు చేశారు. అదుర్స్ మినహా ఎప్పుడూ ఇది వర్కౌట్ కాలేదు. తర్వాత కొరటాల.. ప్రస్తుతం మనోడి ఫామ్ అంత గొప్పగా లేదు.ఇప్పుడు ఇందాక పక్కన పెట్టిన ట్రోలర్స్ విషయానికి వద్దాం. దేవర ట్రైలర్ నిజంగానే అంతగా ఆకట్టుకోలేదని టాక్. కానీ ఈ రేంజ్‌లో ట్రోల్ అవ్వాల్సినంత అవసరమైతే కనిపించడం లేదు. కానీ జరుగుతుంది. అందుకే ఇప్పుడు కొన్ని అనుమానాలు తెరపైకి వస్తున్నాయి. ఇవి నిజమైన ట్రోల్సా? లేక ఎవరైనా వెనకుండి నడిపిస్తున్నారా? ఎందుకీ క్వశ్చన్ రెయిజ్ అవుతుంటే.. ఈ మధ్య ఒక హీరోను టార్గెట్ చేసుకొని ట్రోల్స్ చేయడం కామన్‌గా మారింది. అందుకే దేవరపై నెగటివ్ ఇంప్రెషన్ తీసుకురావడినికి తెర వెనక కొన్ని శక్తులు పనిచేస్తున్నట్టు కనిపిస్తోందన్న ప్రచారం ఉంది. దీనికి తోడు పొలిటికల్ రీజన్స్ కూడా ఉన్నట్టు తెలుస్తోంది. నిజానికి బాలీవుడ్‌లో కూడా నెగటివ్ ట్రోలింగ్ స్టార్ చేసింది కూడా ఓ బ్యాచ్ అని ప్రచారం జరుగుతోంది. నార్త్‌లో ట్రోల్ చేస్తున్న అకౌంట్స్ అక్కడివా? లేక మన తెలుగువా అనే అనుమానాలు కూడా లేకపోలేదు.మూవీ రిలీజ్ అయిన తర్వాత ఇంతకంటే ఎక్కువ ట్రోల్ చేస్తామని శపథాలు చేస్తున్నారు మరికొందరు ట్రోలర్స్. ఇదంతా ఎవరిపై కోపమనేది అర్థం కావడం లేదు. ఇలా డీఫేమ్ చేయడానికి కూడా డబ్బు ఖర్చు చేస్తున్నట్టు కనిపిస్తోంది ప్రస్తుతం. అయితే ట్రోలర్స్‌కు కావాల్సిన స్టఫ్‌ను అందిస్తుంది దేవర టీమ్. ఇంతవరకు ఎలాంటి ప్రమోషన్స్ స్టార్ట్ చేయలేదు. ఆఖరికి ఎన్టీఆర్ కూడా ఈ మూవీపై కాస్త ఆసక్తి చూపించడం లేదని చెబుతున్నారు. అయితే మేకర్స్ మాత్రం సినిమాపై కాస్త నమ్మకంగానే ఉన్నారు. కానీ ఈ నెగటివ్ టాక్ మాత్రం సినిమాకు అంత మంచిది కాదనే చెప్పాలి.ఇక్కడ ఇంకో విషయం కూడా ఉంది. తెలుగు స్టేట్స్‌లో ఎన్టీఆర్‌కు డైహార్ట్ ఫ్యాన్స్ ఉన్నారు. అయితే ఇప్పుడు జరుగుతున్న ట్రోల్స్‌కు సరైన సమాధానాలు మాత్రం ఇవ్వడంలో కాస్త వెనకపడ్డారనిపిస్తోంది. అయితే ఈ ట్రోల్స్‌ను.. ఈ పంచాయితీని మూవీ లవర్స్ పట్టించుకుంటారా? అనేది అసలు ప్రశ్న. ఎందుకంటే ఒక్కసారి





మూవీపై పాజిటివ్ టాక్ వచ్చిందంటే.. దాన్ని ఆపడం ఎవ్వరి తరం కాదు. నార్త్ కంటే మన సౌత్‌లోనే సినిమా పిచ్చోళ్లు ఎక్కువ.. బిజినెస్ కూడా భారీగా జరిగేది ఇక్కడే. మన దగ్గర చిన్నవి, పెద్దవి కలిపి ఏడాదికి 400 నుంచి 500 సినిమాలు వస్తాయి. నార్త్‌లో మిగిలిన అన్ని రాష్ట్రాలు కలిసినా.. 150 సినిమాలు కూడా రావు. అందుకే సినిమాపై పాజిటివ్ టాక్ వస్తే కలెక్షన్ల వర్షం కురవడం ఖాయం. అయితే కాస్త అటు ఇటుగా ఉంటే మాత్రం.. ఇక ఈ ట్రోలర్స్‌ను ఆపడం కష్టమే. ఆరేళ్ల తర్వాత సోలో హీరోగా వస్తున్న ఎన్టీఆర్. అభిమానులను అలరిస్తారా? ఏడిపిస్తారా? చూడాలి.



# చెస్‌లో స్వర్ణ చరిత్ర

## - అమ్మాయిలు, అబ్బాయిలకు గోల్డ్ మెడల్స్
## - ఫిడె 2024 చెస్ ఒలింపియాడ్

**బుదాపెస్ట్ :** చదరంలో చెక్కు చెదరని రికార్డు భారత్ సొంతమైంది. ఫిడె 45వ చెస్ ఒలింపియాడ్‌లో భారత్ పసిడి పతకాలతో డబుల్ ధమాకా మోగించించిన సంగతి తెలిసిందే. 193 దేశాలు పోటీపడిన ఓపెన్ విభాగంలో అబ్బాయిలు, 181 దేశాలు పోటీపడిన మహిళల విభాగంలో అమ్మాయిలు స్వర్ణ చరిత్ర లిఖించారు. చెస్ చరిత్రలో తొలిసారి పసిడి పతకాలు భారత్ సొంతం అయ్యాయి. గతంలో ఓపెన్ విభాగంలో రెండు సార్లు, మహిళల విభాగంలో ఓసారి కాంస్య పతకం దక్కినా.. రెండు విభాగాల్లోనూ బంగారు పతకాలు సాధించటం ఇదే ప్రథమం. బుదాపెస్ట్‌లో జరిగిన ప్రతిష్టాత్మక ఈవెంట్‌లో 11 రౌండ్ల పోటీల అనంతరం (ప్రతి రౌండ్‌లో నాలుగు మ్యాచులు ఉంటాయి) భారత్ రెండు విభాగాల్లోనూ టాప్ లేపింది. ఓపెన్ విభాగంలో 11 రౌండ్లలో 21 పాయింట్లు సాధించిన భారత్ గోల్డ్ దక్కించుకోగా.. అమెరికా, ఉజ్బెకిస్థాన్‌లు రజత, కాంస్య పతకాలు దక్కించుకున్నాయి. అమెరికా, ఉజ్బెకిస్థాన్‌లతో సమానంగా చైనా, సెర్బియా, ఆర్మేనియాలు సైతం 17 పాయింట్లు సాధించినా.. పతకానికి దూరమయ్యాయి. అమ్మాయిల విభాగంలో భారత్ 11 రౌండ్లలో 19 పాయింట్లు సాధించింది. 18 పాయింట్లతో కజకిస్థాన్ జట్టు సిల్వర్ మెడల్ సొంతం చేసుకోగా, అమెరికా 17 పాయింట్లతో కాంస్యం సాధించింది. స్పెయిన్, ఆర్మేనియా, జార్జియాలు సైతం 17 పాయింట్లతో మెరిసినా పతకానికి అడుగు దూరంలోనే నిలిచిపోయాయి. సోమవారం బుదాపెస్ట్‌లో జరిగిన 45వ చెస్ ఒలింపియాడ్‌లో భారత మెన్స్, ఉమెన్స్ జట్లు పసిడి పతకాలు అందుకున్నాయి.




# ఇండీ రేసింగ్ రయ్ రయ్

## - అరంగేట్ర సీజన్‌లోనే కాంస్యం
## -ఎఫ్ఐఎం ఈ ఎక్స్‌ప్లోరర్ వరల్డ్‌కప్

**క్రాన్స్ మోంటానా (స్విట్జర్లాండ్) :** భారత తొలి ఎలక్ట్రిక్ బైక్ రేసింగ్ జట్టు 'ఇండీ రేసింగ్' చరిత్ర సృష్టించింది. అరంగేట్ర సీజన్‌లోనే పతకం సాధించి ఈ-బైక్ రేసింగ్‌లో సరికొత్త సంచలనంగా నిలిచింది. స్విట్జర్లాండ్‌లోని క్రాన్స్ మోంటానా వేదికగా జరిగిన ఎఫ్ఐఎం ఈ ఎక్స్‌ప్లోరర్ ప్రపంచకప్ ఆఖరు రౌండ్లో ఇండీ రేసింగ్ మహిళా రైడర్ శాంద్రా గోమెజ్ అదరగొట్టింది. మహిళల విభాగంలో శాంద్రా గోమెజ్ చాంపియన్‌షిప్ టైటిల్‌ను ఎగరేసుకుపోగా.. ఓవరాల్‌గా ఇండీ రేసింగ్ మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం అందుకుంది. ప్రపంచకప్‌లో భాగంగా జరిగిన నాలుగు రేసుల్లో ఇండీ రేసింగ్ 479 పాయింట్లు సాధించింది. బొనెల్ రేసింగ్ జట్టు 498 పాయింట్లతో చాంపియన్‌గా అవతరించగా.. 490 పాయింట్లతో హోండా రేసింగ్ టీమ్ రెండో స్థానంలో



నిలిచింది. మహిళల విభాగంలో ఇండీ రేసింగ్ రైడర్ శాంద్రా గోమెజ్ 271 పాయింట్లతో సీజన్ విజేతగా నిలిచింది. ఇండీ రేసింగ్ జట్టులోని ఇతర రైడర్లు స్పెన్సర్ విల్టన్, రూనర్ సుదమాన్‌లు వరుసగా 162, 146 పాయింట్లతో మూడో స్థానంలో నిలిపారు.

**ఇదొక ప్రత్యేక అనుభూతి :** 'ఈ రేసింగ్ జర్నీలో తొలి సీజన్లోనే మూడో స్థానంలో నిలిచి మెడల్ సాధించటం గొప్పగా ఉంది. రేసింగ్‌లోనూ భారత్‌కు పతకం తీసుకొచ్చే జట్టును మన అభిమానులకు అందించటం నాకు ఒక ప్రత్యేక అనుభూతి. భారత్‌లో 30 కోట్ల మంది రైడర్లు ఉన్నారు. ఇప్పుడు భారత్‌లో బైక్ ఉన్న ప్రతి కుర్రాడు రేసింగ్ గురించి స్వప్నిస్తాడు' అని ఇండీ రేసింగ్ జట్టు యజమాని కంకణాల అభిషేక్ రెడ్డి తెలిపారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in





## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి

**-ఈ రోజు జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో 31 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్.పి వి.ఎన్.మణికంఠ చందోలు, ఐపీఎస్**

**చిత్తూరు–సూర్య వాస్తవం:** ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్.పి వి.ఎన్.మణికంఠ చందోలు, ఐపీఎస్ ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు నేరుగా ఎస్.పిని , చిత్తూరు డి.ఎస్పీ టి.సాయినాథ్‌ని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ ఫిర్యాదులకు స్పందిస్తూ త్వరిత గతిన విచారణ జరిపి ఫిర్యాదు దారులకి న్యాయం చేయాలని సంభందిత అధికారులకు ఆదేశించారు.

## పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యాన్ని పరిరక్షించడానికి మెడికల్ క్యాంపు



**చిత్తూరు–సూర్య వాస్తవం:** ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పారిశుద్ధ్య కార్మికులే కీలకపాత్ర పోషిస్తున్నారని గురజాల జగన్మోహన్ అన్నారు. సోమవారం ఉదయం 10.30 లకు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛపాహి సేవ-2024 పారిశుద్ధ్య కార్మికుల వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించే పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యాన్ని పరిరక్షించడానికి మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్క పాశుద్ధ్య కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర నాయుడు మాట్లాడుతూ మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబర్ రెండవ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహి స్తున్నామన్నారు. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా నగరపాలక పాశుద్ధ్య కార్మికులకు మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం మెడికల్ క్యాంపును వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్, మేయర్ అముద, మాజీ మేయర్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, బిజెపి మాజీ ఎంపీ దుర్గా రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే గాంధీ, ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ అరుణ్ కుమార్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు , నాయకులు, వైద్య సిబ్బంది, పాశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజల శ్రేయస్సు కోసం శాంతి హోమం



**ఐరాల -సూర్య వాస్తవం :** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం కానిపాక దేవస్థానంలో శ్రీయుత కమిషనర్ దేవదాయ ధర్మాదాయ శాఖ వారి ఉత్తర్వుల మేరకు ప్రధాన దేవాలయంలో మంగళవారం ఉదయం ఎనిమిది గంటలకు లోక కళ్యానార్థం ప్రజల శ్రేయస్సు కొరకు ప్రాయశ్చిత శాంతిహోమం నిర్వహించబడునని ఆలయ ఈవో గురు ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, పరిసర గ్రామస్తులు ఉబయదారులు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి స్వామివారి కృపా కటాక్షములకు పాత్రులు కాగలరని ఆలయ ఈవో గురు ప్రసాద్ తెలిపారు.

## పలు గ్రామాలలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



**శాంతిపురం -సూర్య వాస్తవం :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శాంతిపురం మండలంలోని కడపల్లి, మొరసనపల్లి పంచాయతీలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం సోమవారం నాడు నిర్వహించారు. కడపల్లిలో నిర్వహించిన ఇది మంచి ఫలితం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుప్పం నియోజకవర్గ ఇన్చార్జి పిఎస్ మునిరత్నం పాల్గొన్నారు. వంద రోజులలో ఎన్డీఏ ప్రభుత్వం చేసిన మంచి పనుల గురించి ఈ సభలో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు శాంతిపురం మండల పార్టీ అధ్యక్షులు విశ్వనాథ్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ జనార్ధన్ రెడ్డి, చంద్రశేఖర్, ఉదయ్, ఆర్ఎస్ మని, రుద్రప్ప, నారాయణ రెడ్డి, రమేష్, నాగరాజు, అనసూయ, సుగుణమ్మ , బూత్ ఇంచార్జ్, యూనిట్ ఇంచార్జ్, ప్రభుత్వ అధికారులు, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ఇంచార్జ్ నరేష్, బిజెపి పార్టీ ఇంచార్జ్ శివశంకర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# కుప్పంకు హంద్రీ నీవా జలాలు

**- హంద్రీ నీవా కాలువ పనులను పరిశీలించిన మంత్రి నిమ్మల రామానాయుడు**

**శాంతిపురం - సూర్య వాస్తవం:** కుప్పం నియోజకవర్గం గుండిశెట్టిపల్లి వద్ద కాలువను పరిశీలించిన జలవ నురులశాఖ మంత్రినిమ్మల రామానాయుడు అధికారుల వద్ద నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వం హంద్రీ నీవా మీద మంచి నాటకాలతో రక్తి కట్టించారు సీఎం హెూదాలో జగన్ హంద్రీ నీవా జలాలు విడుదల నాటకం ఆడి ప్రజలను పక్కదోవ పట్టించారని 10 శాతం మిగిలివున్న హంద్రీ నీవా పనులను గత అయిదు సంవత్సరాల్లో పూర్తిచేయలేని చేతకాని దద్దమ్మలు గత పాలకులు అన్నారు. తొందరలోనే కుప్పంకు హంద్రీ నీవా జలాలు పారుతాయని తెలిపారు. గుండిశెట్టిపల్లి కాలువను పరిశీలించిన మంత్రి నిమ్మల గతంలో జరిగిన పనుల వివరాలు అడిగితెలుసుకున్నారు. పనులు కనీసం ముందుకు నడవకపోగా చేసిన అరకొర పనులు నాసిరకంగా ఉన్నాయని అధికారుల వద్ద ఆగ్రహం వ్యక్తం చేసారు. కాలువ రివిట్మెంట్ పనులు అత్యంత అద్వానంగా ఉందని అన్నారు. గత టీడీపీ హయాంలో 90 శాతం కాలువ పనులు పూర్తిచేశామని మిగిలిన అయిదు సంవత్సరాల్లో వైసీపీ ప్రభుత్వం పది శాతం పనులు కూడా చేయలేదని అన్నారు. కుప్పంలో మాజీ



సీఎం హంద్రీ నీవా మీద పెద్ద నాటకం వేసివెళ్లారని హంద్రీ నీవా మీద జగన్ వేసిన నాటకాన్ని ప్రజలు తిప్పికొట్టారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు రిజర్వాయర్లు పూర్తిచేసేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, రాష్ట్ర ప్రజలకు నీటికొరత రాకుండా చూసేందుకు అన్నివిధాలా ముఖ్యమంత్రి పని చేస్తున్నారని అన్నారు. రాయలసీమను రతనాల సీమగా మార్చాలని గాలేరు నగరి, హంద్రీ నీవా, తెలుగుగంగా ప్రాజెక్టులను టీడీపీ హయాంలో తీసుకొస్తే గత వైసీపీ పూర్తిగా నిర్వీర్యం చేసింది అని నీటి ప్రాజెక్టు లను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్వర్యం చేయడమే కాకుండా చాలా అవినీతికి పాల్పడ్డారు అని అన్నారు. వచ్చే సీజన్ కల్లా హంద్రీ నీవా ద్వారా నీళ్లు అందిస్తాం అని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. జిల్లాలో ఉన్న పెద్దిరెడ్డి దోపిడి, దండుకోవడం మీద దృష్టి పెట్టాడు కానీ కనీసం బ్రాంచ్ కెనాల్ పూర్తి చేయలేదు అని రిజర్వాయర్లో ఇసుక దోపిడీ కి పాల్పడి కోట్ల రూపాయలు వైసీపీ నాయకులు దోచుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో వారి వెంట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కడ స్పెషల్ ఆఫీసర్ మరియు పలువురు ముఖ్య నాయకులు అధికారులు పాల్గొన్నారు.



# జనసేన నాయకుల దీక్షకు ఎమ్మెల్యే సంఘీభావం

**చిత్తూరు–సూర్య వాస్తవం:**

గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం తిరుమల పవిత్రతను దిగజార్చిందని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తెలిపారు. శనివారం ఉదయం 11 గంటలకు చిత్తూరు నగరంలోని గాంధీ విగ్రహం వద్ద తిరుమల లడ్డు వివాదంపై జనసేన నాయకులు చేపట్టిన దీక్షకు ఎమ్మెల్యే సంఘీభావం తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో తిరుమల లడ్డు నాణ్యత విషయంగా పూణే ల్యాబ్ ఇచ్చిన నివేదిక ప్రకారం చేపనూనె, పంది కొవ్వు, ఆవు కొవ్వులతో స్వామి వారి పవిత్ర లడ్డును తయారు చేయడం భక్తుల మనోభావాలు దెబ్బతీయటమే అవుతుందన్నారు. తిరుమల దేవస్థానాన్ని కూడా వైసిపి నాయకులు రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చేశారని దుయ్యబట్టారు. అయితే స్వామివారి దేవాలయ అభివృద్ధి విషయంలో ఎన్డిఏ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చుతోందన్నారు. తాము చేసిన ఘనకార్యాన్ని వదిలిపెట్టి రాష్ట్ర అభివృద్ధికి ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతోనే, తిరుమల లడ్డు వివాదాన్ని ప్రజల ముందుకు తీసుకొని వచ్చి మభ్యపెడుతున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రిపై వైసీపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దీక్షకు మద్దతుగా తాము సైతం 11 రోజుల



పాటు దీక్షలో పాల్గొంటామని స్పష్టం చేశారు. కాగా ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాయలసీమ ఛానల్ కో - ఆర్డినేటర్ కె పుష్ప, జిల్లా కార్యదర్శి దేవినేని యశ్వంత్, చిత్తూరు నియోజకవర్గ ఇన్చార్జ్ దయారాం, నాయకులు వెంకటేష్, పూలచందు, హేమరాజు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆముదాలలో“ఇది మంచి ప్రభుత్వం”

**- కర్ర పత్రాలు ప్రజలకు అందజేసిన జీడీ నెల్లూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి అరుల్ నాదన్!**

**పాలసముద్రం -సూర్య వాస్తవం:**

కూటమి ప్రభుత్వం వంద రోజుల్లో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించడం “ఇది మంచి ప్రభుత్వం” కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని జీడీ నెల్లూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి అరుల్ నాదన్ అన్నారు. పాలసముద్రం మండలం ఆముదాల పంచాయతీలో అధికారులతో కలిసి పర్యటించి ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని, కూటమి ప్రభుత్వం 100 రోజుల్లో అమలు చేసిన సంక్షేమ పథకాలు వివరించారు. కూటమి ప్రభుత్వం సామాజిక పింఛన్లు 3 వేల రూపాయల నుండి 4 వేల రూపాయలకు పెంపు చేయడంతో పాటు, 2024 ఏప్రిల్ నుంచి పెంచిన పింఛను జూలై నెలలో 7వేల రూపాయలు లబ్ధిదారులకు అందించిన విషయం ప్రజలకు వివరించి, అదేవిధంగా అంగవైకల్యం కలవారికి, బెడ్ రిడెన్ వారికి 15 వేల రూపాయల వరకు పింఛను పెంపు చేయడం జరిగిందని వివరించారు. ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ప్రారంభించి బడుగు బలహీన శ్రామిక వర్గాలకు 5 రూపాయలకే అల్పాహారం, 5 రూపాయలకే భోజనం అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్



కృష్ణమూర్తి, వెల్ఫేర్ అసిస్టెంట్ రంగనాయకులు , నాయకులు ప్రభాకర్ నాయుడు, రోషి నాయుడు, బాలాజీ నాయుడు, జగ్గయ్య నాయుడు, మురళి, చిరంజీవి, శివపత్రి , ధనరాజు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# ఎంపీడీవో రామనాథరెడ్డికి ఎంపీపీ ఘన సన్మానం

**పాలసముద్రం -సూర్య వాస్తవం:**

మండలంలో ఎంపీడీఓ రామనాథరెడ్డి బదిలీ అయ్యారు. ఈయన డిసెంబర్ 7 వ తేదీ 2023లో సాధారణ బదిలీలో మండలనికి వచ్చారు. ఈయన 10 నెలకు మండలంలో ఉన్న 13 పంచాయతీలలో పలు రకాల నిధులతో పంచాయతీలను అభివృద్ధి చేసి ప్రజల మనసు దోచుకున్నారు. ఈయన మండలంలో పనిచేసిన రోజులు అధికారులు కూడ ప్రజలతో మంచిగా నడుచుకొని ప్రజల సమస్యలు అప్పటికి నెరవేరస్తు విధులకు సక్రమంగా వచ్చేవారు. ఈయన బదిలీ అవ్వడం కూడా ప్రజలకు ఇష్టం లేదని పలువురు మాట్లాడుకుంటున్నారు. ఈ మేరకు సోమవారం మండల ఎంపీపీ శ్యామల శివప్రకాష్ రాజు మండల పరిషత్ సిబ్బంది ఆయనకు సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించారు. బదిలీ అయిన





ఎంపీడీఓ రామనాథరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం చేయరాదన్నారు. ఎప్పటి పని అప్పుడు చేసుకుంటే విధి నిర్వహణ సులభతరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో విద్యావతి , ఈవో ఆర్డి రమేష్ బాబు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీర్ అసిస్టెంట్లు , డిజిటల్ అసిస్టెంట్లు , ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## 29వ వార్డులో ఇది మంచి ప్రభుత్వం

**హిందూపురం-సూర్య వాస్తవం:** హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాలతో ముక్కడిపేట 29వ వార్డులో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది అందరూ కలిసి ప్రతి ఇంటికి పోయి ఈ మంచి ప్రభుత్వం చేస్తున్నటువంటి మంచి కార్యక్రమాలు గురించి ప్రజలకు వివరంగా తెలిపారు100 రోజుల్లో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలపై ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరిస్తు ప్రభుత్వ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. 29వ వార్డు ఇంచార్జ్ ఎన్ అజ్మతుల్లా ఖాన్ మైనారిటీస్ పట్టణ అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

## హిందూపురం మున్సిపల్ కమిషనర్‌గా శ్రీనివాసులు నియామకం



**హిందూపురం టౌన్ -సూర్య వాస్తవం:** హిందూపురం మున్సిపల్ కమిషనర్‌గా సంఘం శ్రీనివాసులను నియమిస్తూ ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. అనంతపురం నగరపాలక సంస్థలో కార్యదర్శిగా ఆయన విధులు నిర్వహిస్తున్నారు. డిఆర్‌డి ఏలో అకౌంట్ అధికారి అయిన శ్రీనివాసులు డిప్యూటేషన్‌పై అక్కడ పనిచేస్తున్నారు. తాజాగా ఆయన హిందూపురం కమిషనర్‌గా బదిలీ అయ్యారు.

## కేతిరెడ్డిని పరామర్శించిన అనంత వెంకటరామిరెడ్డి



**ధర్మవరం-సూర్య వాస్తవం:** శ్రీసత్య సాయి జిల్లా ధర్మవరంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డిని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పరామర్శించారు. సోమవారం ధర్మవరంలోని సబ్ జైలులో వైసీపీ కార్యకర్తలను పరామర్శించడానికి కేతిరెడ్డి వెళ్లగా కూటమి నేతలు కేతిరెడ్డిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. అడ్డువచ్చిన వైసీపీ కార్యకర్తలపై దాడులకు పాల్పడ్డారు. ఈ క్రమంలో ధర్మవరంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. కేతిరెడ్డిపై దాడికి యత్నించిన విషయం తెలియగానే అనంత వెంకటరామిరెడ్డి ధర్మవరం వెళ్లారు. కేతిరెడ్డిని ఆయన స్వగృహంలో కలిసి ఘటనపై ఆరా తీశారు. కూటమి నేతలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. శాంతిభద్రతలు పరిరక్షించడంలో ప్రభుత్వం విఫలమైందని, దాడికి యత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఫైనాన్స్ సంస్థ వేధింపులు దంపతుల ఆత్మహత్య..

### - షాక్‌తో కుమారుడికి పక్షవాతం...



**చిత్తూరు-సూర్య వాస్తవం:** అతని పేరు పోలి శెట్టి శ్రీనువాసరావు భార్య పేరు పుష్ఫలత వారికి ఇద్దరూ పిల్లలున్నారు. వీరిది బాపట్ల జిల్లా వేమూరు మండలం చదలవాడ గ్రామం. వీరి కుమార్తె భార్గవి ఇంజనీరింగ్ పూర్తి చేసి ఉద్యోగ అన్వేషణలో హైదరాబాద్‌లో ఉంటుంది. కొడుకు లిఖిత్ కుమార్ ఇంటర్ పూర్తి చేశాడు. అంతా బాగానే ఉందను కుంటున్న సమయంలో ఈ నెలలో క్రిష్ణా నదికి వచ్చిన వరదలు ఆ కుటుంబాన్ని ఛిన్నాభిన్నం చేశాయి. మూడేళ్ల క్రితం శ్రీనివాసరావు విజయవాడకు చెందిన ఐకేఎస్ ప్రవేటు ఫైనాన్స్ సంస్థ నుండి పదిహేను లక్షల రూపాయల రుణం తీసుకున్నారు. అప్పటి నుండి ఇన్ స్టాల్ మెంట్స్ కట్టుకుంటూ వస్తున్నారు. ఈ ఏడాది కూడా ఎప్పటిలాగే పంటల సాగు చేస్తున్నారు. అయితే ఈ నెలలో వచ్చిన వరదల కారణంగా పంటపై పెట్టుబడి అంతా నష్టపోయారు. తిరిగి పెట్టుబడి పెట్టకోవాల్సిన పరిస్థితి వచ్చింది. దీంతో రెండు నెలల నుండి ఫైనాన్స్ కంపెనీకి చెల్లించాల్సిన వాయిదాలు చెల్లించలేకపోయారు. ఫైనాన్స్ కట్టకపోవడంతో కంపెనీ ప్రతినిధులు గురవారం చదలవాడ వచ్చారు. డబ్బులు చెల్లించాలంటూ డిమాండ్ చేశారు. డబ్బుల కట్టకపోవడంతో ఇంటికి నోటీసులు అంటించి వెళ్లారు. విషయం ఊరంతా తెలిసి తమ పరువు పోతుందనుకున్నా భార్య భర్తలిద్దరూ చేబ్రోలు మండలం నారాకోడూరు సమీపంలోని పంట పొలాల్లోకి వెళ్లి పురుగు మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. భార్య పుష్పలత అక్కడికక్కడే చనిపోగా శ్రీనివాసరావును గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి స్థానికులు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శ్రీనివాసరావు కూడా చనిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న కుమారుడు లిఖిత్ కుమార్ షాక్ కు లోనయ్యాడు. దీంతో పక్షవాతం వచ్చింది. ప్రస్తుతం అతని కూడా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉన్నాడు. తన కుటుంబ సభ్యులందరూ ఒకేసారి ఇలా అయిపోవడంతో వీరి కుమార్తె భార్గవి కన్నీరుమున్నీరుగా విలపిస్తుంది. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్థులు కూడా అయ్యో పాపం అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీ వేధింపులు కారణంగానే ఆ కుంటుబ పరిస్థితి ఈ స్థికి వచ్చిందని వారంతా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వరదలు వచ్చినా ప్రాంతాల్లో వాయిదాలు చెల్లించమని ఒత్తిడి చేయవద్దని ప్రభుత్వం ఇప్పటికే ఆదేశించినా ఆయా కంపెనీలు మాత్రం వెనక్కి తగ్గడం లేదు. దీంతో ఫైనాన్స్ తీసుకున్నా వారు ప్రాణాలు తీసుకుంటున్నారు. ఇకముందైనా ఇటువంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రత్యామ్నాయ పంటల వైపు అనంతపురం రైతులు

### - రైతులను పట్టి పీడిస్తున్న వాతావరణ సమస్య, విత్తనాల కొరత

### - డా. ముచ్చుకోట. సురేష్ బాబు, గౌతమ్ బుద్ధ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్

**అనంతపురం -సూర్య వాస్తవం:**

అననుకూల వాతావరణ పరిస్థితులు, విత్తనాల కొరత కారణంగా ఈ ఏడాది అనంతపురంలో రైతుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడింది. రైన్ షాడో తో జిల్లా ప్రధానంగా విస్తారమైన వేరుశెనగ సాగుకు ప్రసిద్ధి చెందింది, 75% పంట విస్తీర్ణంలో వేరుశెనగ ఉంది. ఇతర ప్రధాన పంటలలో పొద్దుతిరుగుడు (6.4%), పచ్చిమిర్చి (4.9%), పావురం బఠానీ (3.6%), వరి (3.4%), జొన్నలు (2.2%) ఉన్నాయని డాసురేష్‌బాబు తెలిపారు. అనంతపురంలో చాలా మంది రైతులు వర్షాధార వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు, కేవలం 108,000 హెక్టార్ల వ్యవసాయ భూమికి మాత్రమే సాగునీరు అందుతోంది. వేరుశెనగ సాధారణంగా ఖరీఫ్ సీజన్‌లో విత్తబడే ఏకైక పంట, అయితే కొంతమంది రైతులు చిన్న భూముల్లో పాలీక్రాపింగ్‌ను అభ్యసిస్తారు, ఆముదం, కొర్ర, మల్బరీ, బొప్పాయి, ఉల్లిపాయలు, మిరప, టమోటా, ధనియాలు ఇతర కూరగాయలను సాగు చేస్తారు. అయితే, జూలైలో వర్షాభావం వల్ల చాలా మంది రైతులు ప్రణాళికలు తారుమారయ్యాయి. సాధారణ పంట ఎదుగుదలకు కేవలం 3.02 లక్షల ఎకరాలు మాత్రమే సరిపోతాయి.



**ప్రత్యామ్నాయ పంటల సాగులో సవాళ్లు**

వర్షాకాలంలో మిగులు, లోటు మధ్య హెచ్చుతగ్గులకు లోనవుతున్న జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గ చూపేందుకు వెనుకాడుతున్నారు. ఈ పంటలకు విత్తనాలు అందుబాటులో లేకపోవడంతో పరిస్థితి మరింత తీవ్రమవుతోంది. ఆగస్టు మధ్యలో భారీ వర్షాలు ప్రారంభం కాగా, పెసర (21,791 క్వింటాళ్లు), పెసలు (1,501 క్వింటాళ్లు), అలసంద (3,253 క్వింటాళ్లు), జొన్న (973 క్వింటాళ్లు), క్వింటాళ్లు (369 క్వింటాళ్లు) కలిపి 27,907 క్వింటాళ్ల ప్రత్యామ్నాయ పంట విత్తనాల పంపిణీకి అధికారులు ఆమోదం మిల్లెట్ (90 క్వింటాళ్లు) ఉలవలు విత్తారు. విత్తన ధరలను ఖరారు చేయడంలో జాప్యం కారణంగా కొనుగోళ్లు మందగించడంతో విత్తేలోపే నేల ఎండిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

**వాతావరణ పోకడలు**

వాతావరణ పరిస్థితులు అనూహ్యంగా ఉన్నాయి, అనంతపురంలో సెప్టెంబర్‌లో సాధారణం కంటే 110.9 మి.మీ కంటే తక్కువ 20.5 మి.మీ వర్షపాతం మాత్రమే నమోదైంది. ఆగస్టులో అసాధారణంగా 210.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది, సాధారణ 83.8 మిమీ కంటే 230% ఎక్కువ, జూలైలో 24.4 మిమీ మాత్రమే నమోదైంది, ఇది ఊహించిన మొత్తం కంటే 61.8% తక్కువ. మరోవైపు జూన్‌లో సాధారణం కంటే 61 మి.మీ కంటే ఎక్కువ 147.7 మి.మీ వర్షం కురిసింది.

**పాలీ క్రాపింగ్,జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్‌కు మారాలి**

అనంతపురంలోని రైతులు జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ పద్ధతులలో సాంప్రదాయ వేరుశెనగ మోనోకల్చర్ నుండి పాలీక్రాపింగ్‌కు క్రమంగా మారుతున్నారు. ప్రస్తుతం, 60,000 హెక్టార్లలో జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ సాగులో ఉంది, దీనిని 100,000 హెక్టార్లకు పెంచడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. ప్రారంభంలో, రైతులు జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ క్రింద సంభావ్య దిగుబడి తగ్గింపుల గురించి ఆందోళన చెందారు, అయితే మెరుగైన ఫలితాలను చూసినందున ఎక్కువ మంది ఈ పద్ధతిని అవలంబిస్తున్నారు. 2016 నుండి, 4,263 హెక్టార్లు జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ కి మార్చబడ్డాయి, దాదాపు 10,000 మంది రైతులు సహజ వ్యవసాయాన్ని స్వీకరించారు. జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ పాలీక్రాపింగ్‌ను ప్రోత్సహిస్తుంది మరియు ఫలితంగా, అనేక గ్రామాల్లో వేరుశనగ ఇప్పుడు ఏకైక పంట కాదు. ఉదాహరణకు, రాజపురం, న్యమతాబాద్, వన్నెదొడ్డి మరియు ఇతర గ్రామాల్లో, వేరుశెనగను టమోటా, మిరప, ఉల్లి మరియు ఆముదంతో పాటు పండిస్తారు. కొందరు రైతులు చీనీ, దానిమ్మ, పప్పాయలతో, పూల తోటలతో కూడా ప్రయోగాలు చేస్తున్నారు. ఈ వైవిధ్యం కరువు నుండి పంటలను రక్షించడంలో సహాయపడుతుంది మరియు మరింత స్థిరమైన ఆదాయాన్ని నిర్ధారిస్తుంది, జిల్లా నుండి వలసలను తగ్గిస్తుంది.

**కరువు అనుకూలత , నేల పరిరక్షణ**

అనంతపురంలో వార్షిక వర్షపాతం సగటున 500 మి.మీ ఉంటుంది, కరువు అనుకూలత కీలకమైనది. సహజ వ్యవసాయ పద్ధతులు కరువును ఎదుర్కోవడానికి నేల సేంద్రియ పదార్థాన్ని పెంచడంపై దృష్టి పెడతాయి. కందకాలు, మట్టి కట్టలు వర్షపు నీటిని పీల్చుకునే వాటర్‌షెడ్ నిర్వహణ మరియు అదనపు నీటిని నిల్వ చేసే ఫామ్ పాండ్‌లు వంటి సాంకేతికతలు పొలాల్లో నీటి నిలుపుదలని పెంచడానికి అమలు చేయబడ్డాయి. జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ సాధన చేస్తున్న రైతులు మల్చింగ్ వంటి పద్ధతులు, ఘనజీవామృతం ద్రవజీ వామృతం వంటి సహజ ఎరువులను ఉపయోగించడం వల్ల ఆరోగ్యకరమైన నేలలు, మెరుగైన పంట మనుగడకు దోహ దపడ్డారు. అబ్బేదొడ్డి, గొల్లలదొడ్డి వంటి గ్రామాల రైతులు, 0.80 నుండి 2.02 హెక్టార్ల చిన్న భూములపై జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ ఆచరిస్తున్నారు, వర్షాభావ సమయంలో కూడా మెరుగైన పంట దిగుబడి, స్థితిస్థాపకతను సాదించారు. సరైన నీటి వనరులు లేని రైతులకు వలసలు సమస్యగానే మిగిలి పోయాయి. జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ ని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తో అనుసంధానం చేయడం వల్ల అదనపు మద్దతు లభిస్తుందని, ప్రత్యేకించి ఫారం పాండ్‌లను, కట్టకాలువలను, ఇంకుడు గుంతలు, ఇంజెక్షన్ వెల్స్ నిర్మించేందుకు కూలీల ఖర్చులతో పాటు అదనపు మద్దతు లభిస్తుందని కొందరు రైతులు భావిస్తున్నారు.



# హెచ్.ఎల్.సి. కెనాల్ ఆధునికీకరణకు మంత్రి హామీ

### - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



**నార్పల -సూర్య వాస్తవం:**

గార్లదిన్నె మండలం, పెనకచెర్ల గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ హాజరయ్యారు. ఎమ్మెల్యే శ్రావణిశ్రీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అర్హులైన పేదలకు అన్ని పథకాలు అందిస్తామని పేర్కొన్నారు. 2 ఏళ్లుగా పెన్షన్లు ఇవ్వకుండా గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. పేదల పింఛన్ల పెంపుకు 5 ఏళ్లు తీసుకుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటి పెద్ద కొడుకు గా బాధ్యతగా అధికారంలోకి రాగానే పెంచి, పేదలకు భరోసా ఇచ్చారనన్నారు. అర్హులందరికీ కొత్త పెన్షన్లు మంజూరు గురించి త్వరలో ప్రభుత్వం ప్రకటించడం జరుగుతుందన్నారు. వచ్చి రాగానే 20 లక్షల రూపాయల సీసీ రోడ్లు, మురికి కాలువలు మంజూరు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు. పెనకచెర్ల, ఇల్లూరు గ్రామ పంచాయితీ లకు స్వచ్ఛ భారత్ కింద 2 ట్రాక్టర్లు పంపిణీ చేశారు. జల వనరుల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు హెచ్.ఎల్.సి. కెనాల్ ఆధునికీకరణ హామీ ఇచ్చారని తెలిపారు. ఆన్ అండ్ ఆఫ్ లేకుండా 130 రోజులూ కంటిన్యూ నీటి పారుదల పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపి అంబికా లక్ష్మీనారాయణ ,టిడిపి అధికార ప్రతినిధి ఆలం నరస నాయుడు,టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివ యాదవ్,టిడిపి నాయకులు ముంటి మడుగు కేశవరెడ్డి, ఆలం వెంకట నరసా నాయుడు ఆకుల బాబు,తదితరులు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

**నార్పల -సూర్య వాస్తవం:**

శింగనమల నియోజకవర్గం, గార్లదిన్నె మండలం,పెనకచెర్ల డ్యాం నుండి మిడ్ పెన్నార్ సౌత్ కెనాల్ కు అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ నీటిని విడుదల చేసి రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. అనంతరం గంగమ్మకు చీరను సమర్పించి పూజలు నిర్వహించారు. గత 2 నెలల నుండి ఇర్రిగేషన్ అధికారులతో నియోజవర్గ నీటి సమస్యల మీద అనేక సమావేశాలు నిర్వహించి, ఇటీవల జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జరిగిన నీటి పారుదల సమావేశంలో నియోజకవర్గ నీటి సమస్యలను మంత్రుల పయ్యావుల కేశవ్ , సత్య కుమార్ దృష్టికి తీసుకెళ్లి,కేటాయించిన తేదికంటే 10 రోజులు ముందే నీటి విడుదల చేసి ఇచ్చిన హామీని నెరవేర్చి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మాటను నిలబెట్టుకుందని ఎమ్మెల్యే గారు సంతోషం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఆన్ అండ్ ఆఫ్ లో నీటి పారుదల ఉండేది, కూటమి ప్రభుత్వ హయాంలో 130 రోజులు ఒకే విధంగా నీటి సరఫరా ఉంటుందని ఎమ్మెల్యే శ్రావణి తెలిపారు. యువగలం పాదయాత్ర ఇదే గార్లదిన్నె మండలంలో జరిగినప్పుడు యువ నాయకుడు నారా లోకేష్ కి మిడ్ పెన్నర్ డ్యాం సమస్యలు కూడా తీసుకువెళ్ళం, అయన ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని శింగనమల నియోజకవర్గానికి త్వరగా నీటిని విడుదల చేయడానికి తోడ్పడ్డారని తెలిపారు. విడుదల చేసిన నీరు నియోకవర్గంలోని దక్షిణ ఆయకట్టు కాలువ కింద దాదాపు 33,700 ఎకరాలలో పంటల సాగుకు తోడ్పాడుతుందని ఎమ్మెల్యే శ్రావణి తెలిపారు. గత ప్రభుత్వంలో డ్యాంగేట్లు మరమ్మతులు చేయక పోవడంతో 200 క్యూసెక్కుల నీరు వృధాగా పోయిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 10 లక్షల రూపాయల ఖర్చు పెట్టి,గేట్లు మరమ్మతులు చేసి,నీరు విడుదల చేసామని ఎమ్మెల్యే శ్రావణిగా తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివ యాదవ్, టిడిపి నాయకులు ముంటీ మడుగు కేశవ రెడ్డి, ఆలం వెంకట నరసా నాయుడు, ఆకుల విజయకుమార్ బాబు, కేసి బాబు, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## రాయలసీమను రతనాలసీమగా మార్చడమే టిడిపి ధ్యేయం

**- రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు**



**మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం :** రాయలసీమను రతనాల సీమగా మార్చడమే టిడిపి ద్యేయమని అందుకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. సమ్మర్ స్టోరేజ్ పనులను పరిశీలించేందుకు సోమవారం మంత్రి మదనపల్లె కు వచ్చారు. స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ భాష, రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, పలువురు టిడిపి నాయకులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్, ఎమ్మెల్యే, నీటిపారుదల శాఖ ఇంజనీర్లతో కలిసి చిప్పిలి వద్ద ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పనులను, మ్యాప్ ను పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు మంత్రి ఆదేశాలు ఇచ్చారు. నీటి నిల్వ ప్రాంతాలు, ట్యాంకు కింద ఉన్న భూములు తదితర విషయాలను అధికారులతో చర్చించారు. అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నీటిపారుదల శాఖకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. టిడిపి అధికారం చేపట్టిన 2014 2019లో హంద్రీనీవా కాలువ పనులను 90 శాతం పూర్తి చేస్తే ఆ తరువాత 2019 లో అధికారం చేపట్టిన వైసీపీ ప్రాజెక్టులను పూర్తిగా నిర్వీర్యం చేసిందని మండి పడ్డారు. హంద్రీ నీవా ద్వారా 3850 క్యూసెక్కుల నీటి సరఫరాకు ప్రణాళిక రచించి 90 శాతం పనులను ఆనాటి టిడిపి పూర్తి చేస్తే మిగిలిన 10 శాతం పనులను వైసీపీ పూర్తి చేయకపోవడం తో కాలువల్లో చుక్క నీరు లేకుండా పోయిందని విమర్శించారు. మదనపల్లె లో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పనులు 2014-19 లో 90 నుంచి 95% పూర్తయితే కనీసం మిగిలి ఉన్న ఆ ఐదు నుంచి పది శాతం పనులు కూడా పూర్తి చేయకపోగా ఇక్కడ విధ్వంసం సృష్టించారని మండి పడ్డారు. సమ్మర్ స్టోరేజ్ వద్ద ఇసుకను దోపిడీ చేశారని ఎక్కడపడితే అక్కడ ఇష్టారాజ్యంగా తవ్వేసి దోచుకున్నారని తెలిపారు. దీనివల్ల ట్యాంక్ లో ఎక్కడ గోతులున్నాయో, ఎక్కడ సమాంతరంగా ఉందో తెలియక ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయన్నారు. అంతేకాకుండా ఇసుకను పూర్తిగా తోడెయ్యడంతో వర్షాధారం ద్వారా వచ్చే నీళ్ళు నిల్వ లేకుండా అడుగంటి పోవడం, లీకేజీ కావడం వంటివి జరుగుతాయన్నారు. వీటన్నిటిని అరికట్టి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు పనులను త్వరితగతిన పూర్తి చేసి మదనపల్లె ప్రజలకు తాగునీరు అందిస్తామన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రం రూ.14 లక్షల కోట్ల అప్పుల్లోకి కూరుకపోయిందని, వాటన్నింటిని పూడ్చుకుంటూ ప్రాజెక్టులను పూర్తిస్థాయిలో నిర్మాణం చేసి ప్రజలకు సాగునీరు తాగునీరు అందించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పరిపాలన దక్షత కలిగిన చంద్రబాబు నాయుడు వీటన్నిటిని అధిగమించి వచ్చే సీజన్ కల్లా హంద్రీనీవా కాలువను పూర్తిస్థాయిలో పారించి ప్రజలకు తాగునీరు సాగునీరు అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్ఎ మస్తాన్, యాలగిరి దొరస్వామి నాయుడు, జేసీబి మధు, వేణు, సంఘం శ్రీనివాసులు బ్రదర్స్, మాజీ కౌన్సిలర్లు తలారి రాధమ్మ, పులి మహాలక్ష్మి, నవీన్ చౌదరి, వరుణ్ తేజ, జనసేన నాయకులు జంగాల శివరామ్, బిజెపి నాయకులు బండి ఆనంద్, జర్మన్ రాజు ఇతరత్రా నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజలు కోరుకున్న పాలనకు 100 రోజులు పూర్తి

**- ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి**



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** ప్రజలు కోరుకున్న పాలనకు 100రోజులు పూర్తి అయిందని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని గోపవరం గ్రామ పంచాయితీలోని భగత్ సింగ్ కాలనీ, ఆచార్ల కాలనీ నందు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అధికారులతో కలసి ప్రజలకు వివరించారు. అనంతరం కూడలిలో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు రాబోవు రోజుల్లో జరిగే అభివృద్ధి పనులను గురించి ప్రజలకు తెలియజేటశారు. గత ప్రభుత్వం చేసిన అంతులేని అప్పులు ఉన్నప్పటికీ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా అధికారంలో వచ్చిన వెంటనే పింఛన్ ను ఒకేసారి వేయి పెంచి 4000కు పెంచడం, ఒకే రోజు 65.18 లక్షల మందికి ఇంటింటికి వెళ్లి రూ.4,048 కోట్లు పంపిణీ చేయడం, నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, రూ.1674.47 కోట్ల తో ధాన్యం కొనుగోలు బకాయిలను చెల్లింపు, పేదల కోసం రాష్ట్రవ్యాప్తంగా కేవలం ఐదు రూపాయలతోనే ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను పునఃప్రారంభించామని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించామని వివరించారు. దీపావళి పండగ పురస్కరించుకొని ఉచిత సిలిండర్ పథకాలను కూడా ప్రభుత్వం త్వరలో ప్రారంభిస్తుందన్నారు. అతి త్వరలో ఉచిత బస్సు ప్రయాణం కూడా అమలవుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సియం సురేష్ నాయుడు, మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆసం రఘురామిరెడ్డి, వియస్ ముక్తియార్, తెదేపా మండల కన్వీనర్ బోడేల బాబుల రెడ్డి, సీనియర్ నాయకుడు ఇవి సుధాకర్ రెడ్డి, స్థానిక తెలుగుదేశం జనసేన భాజపా పార్టీల నాయకులు కార్యకర్తలు అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

# ములకళచెరువులో దారుణం

## గొంతుకోసుకుని మహిళ ఆత్మహత్య





**మదనపల్లె క్రైమ్-సూర్య వాస్తవం:** మొలకలచెరువులో దారుణ ఘటన జరిగింది. ఓ మహిళ గొంతు కోసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు చెబుతుండగా, ఇంట్లో పెనుగులాట, కుప్పలుగా గాజులు పగిలిపోవడం, చల్లాచెదురుగా ఫర్నిచర్ ఉండడంతో హత్య లేక ఆత్మహత్య అన్నది తెలియ రాలేదు. అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లె నియోజకవర్గంలోని మొలకల చెరువులో ఓ మహిళ దారుణానికి వడిగట్టింది. ఆదివారం రాత్రి అందరూ నిద్ర పోయాక కత్తితో గొంతు కోసుకోవడం తీవ్ర కలకలం రేపుతోంది. ఘటనకు సంబంధించి మృతురాలి బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... మొలకలచెరువులో కాపురం ఉంటున్న లేట్ హైదర్ అలీ భార్య ఏ షఫియా బేగం వయసు(55)కు ఏం కష్టం వచ్చిందో ఏమో. జీవితంపై విరక్తి చెందిన ఆమె. చనిపోవాలని నిర్ణయించుకుంది.

ఇంట్లో అందరూ నిద్రలోకి జారుకున్న తర్వాత, ఇంట్లో ఉన్న కత్తితో గొంతు కోసుకుని ఆత్మ హత్య యత్నంకు పాల్పడింది. కొన ఊపిరితో కొట్టుమిట్టాడు తున్న బాధితురాలని గుర్తించిన కుటుంబీకులు వెంటనే ఓ కారులో మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి ఆమెకు మెరుగైన వైద్యం అందించే లోపే కన్ను మూసింది. మహిళ ఆత్మహత్య ఘటన సమాచారాన్ని వెంటనే అత్యవసర విభాగం అవుట్ పోస్టు పోలీసులు ములకలచెరువు పోలీసులకు తెలిపారు. సఫియా బేగం గొంతు కోసుకుని ఆత్మహత్య చేసుకుందా..? లేక ఎవరైనా పథకం ప్రకారం గొంతు కోసి హత్య చేయడానికి ప్రయత్నించారా..? అన్నది పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. ఘటనపై ములకలచెరువు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# బొలెరో ఢీకొని భవన కార్మికుడు దుర్మరణం



**మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం :** మదనపల్లె, పుంగనూరు రోడ్డుపై సోమవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో భవన కార్మికుడు మృత్యువాత పడ్డాడు. రోడ్డు పక్కన నిలబడి టీ తాగుతుండగా బొలెరో రూపంలో వచ్చిన మృత్యువు భవన కార్మికుల్ని కబలించుకు పోయింది. తీవ్ర విషాదాన్ని నింపిన ఘటనకు సంబంధించి మృతుని కుటుంబ సభ్యులు మదనపల్లె తాలూకా పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పుంగునూరు మండలం, ఈడిగిపల్లె కొత్తఇండ్లకు చెందిన మునిరత్నం కుమారుడు నరేశ్ కుమార్(35) భవన నిర్మాణం పనులు చేస్తూ భార్య పిల్లలతో పాటు కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉంటూ పోషిస్తున్నాడు. ఈ క్రమంలో రోజు మాదిరిగానే మదనపల్లిలో భవన నిర్మాణం పనులు చేయడానికి సోమవారం ఉదయం ఇంటిదగ్గర బైకులో బయలు దేరాడు. స్కూటర్ మార్గమధ్యంలోని మదనపల్లి పుంగనూరు రోడ్డులోని కృష్ణాపురం జ్యూస్ ఫ్యాక్టరీ వద్ద బైకును నిలబెట్టి రోడ్డు పక్కన టీ తాగుతుండగా, పుంగనూరు వైపు నుంచి మదనపల్లె మార్కెట్టుకు టమాటాలను తీసుకు వస్తున్న బొలెరో వాహనం వేగంగా వచ్చి నరేష్ కుమార్ ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దూరంగా ఎగిరిపడి నరేష్ కుమార్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. రోడ్డు ప్రమాదం వార్త తెలియగానే సిఐ కళా వెంకటరమణ సిబ్బందితో ఘటనా స్థలం వద్దకు చేరుకునే మృతదేహాన్ని పరిశీలించి పంచనామా అనంతరం పోస్టుమార్టం కోసం జిల్లా ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వారు మదనపల్లి ప్రభుత్వాసుపత్రికి చేరుకుని కన్నీరు నీరుగా విలపించారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న బిడ్డ ఇక లేడని తెలుసుకొని ఆ తల్లిదండ్రులు గుండెలు బాదుకుంటూ విలపించడం చూపరుల హృదయాలను తీవ్రంగా కలిసి వేసింది. ఇక మాకు దిక్కవరంటూ భార్యాపిల్లలు రోదనలు మిన్నట్టాయి. నరేష్ కుమార్ మృతితో కొత్త ఇండ్లలో విషాదఛాయలు అలుము కున్నాయి. భవన కార్మికుడు మృతికి కారణమైన బొలెరో డ్రైవర్ పరారు కావడంతో ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# పొలం పిలుస్తోంది గోడపత్రికలు ఆవిష్కరణ..

**- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా**




**మదనపల్లె-సూర్య వాస్తవం:** పొలం పిలుస్తోంది కార్యక్రమం మదనపల్లి మండలంలోరేపటి నుండి అనగా మంగళవారం ప్రారంభం కానున్న నేపథ్యంలో సోమవారం గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మదనపల్లి శాసనసభ్యులు ఎం.షాజహాన్ బాషా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యక్రమంలో భాగంగా వారంలో మంగళ, బుధవారాలు రెండురోజులపాటు రోజుకు రెండు రైతు సేవా కేంద్రాల పరిధిలో వ్యవసాయ, ఉద్యాన, సెరికల్చర్, పశుసంవర్ధక శాఖ అధికారులు రైతుల పొలాల్లో పర్యటించి వారికి సమస్యలను గురించి చర్చించి అవసరమైన సాంకేతిక సలహాలను ఇవ్వడం కోసం ఈ కార్యక్రమం నిర్వహించ బడుతోందన్నారు. అవసరమైన చోట్ల పొలాల్లోకి శాస్త్రవేత్తలు బృందాలను కూడా తీసుకువచ్చి వారి చేత పొలాల్లోని చీడపీడల సమస్యల పరిష్కారానికి క్షేత్ర పరిశీలన ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే రైతులకు కావలసిన ఇతర అంశాలను పైఅధికారులకు నివేదించడం కొరకు ఒక అనుసంధాన కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని, కావున రైతులు ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకుని తగిన సాంకేతిక సలహాలు రైతులు పొందాలన్నారు. తొలి రోజైన మంగళవారం మదనపల్లి మండలం, బసినికొండ మరియు కొండామర్రి పల్లి గ్రామాలలో ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి శివశంకర్,మదనపల్లి నియోజకవర్గ వ్యవసాయ అధికారులు నాగప్రసాద్,మోహన్ కుమార్, మురళీమోహన్, ఉద్యాన అధికారి పాల్గొన్నారు.

# దువ్వూరుకు రూ 2.5 కోట్ల నిధులు..!

**- రూ55 లక్షలతో గ్రావెల్ రోడ్డుకు భూమి పూజ**

**- ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్**



**దువ్వూరు, సూర్య వాస్తవం :** దువ్వూరు మండలంలో పలు సిమెంట్ రోడ్లకు 2.5 కోట్ల రూపాయల నిధులు విడుదల చేశామని,త్వరలో ఎక్కడికి ఎంత గ్రాంట్ కేటాయించేది తెలియజేస్తామని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని గుడిపాడు గ్రామం లో 55 లక్షల రూపాయలతో గుడిపాడు నుండి గొల్లపల్లె వరకు గ్రావెల్ రోడ్డు 3.8 కిలోమీటర్ల మేరకు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలకు త్వరలో సిసి రోడ్లు మొదలు పెడతామని తెలిపారు. ఏ పని అయినా చేయాలని తపన ఉంటే ఆ పని తప్పకుండా నెరవేరుతుందని ఆయన అన్నారు. మండలంలో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోరెడ్డి వెంకటరమణారెడ్డి, టీడీపీ నాయకులు చలమయ్య, తుమ్మల రామకృష్ణారెడ్డి, ఇంచార్జి పంచాయతీరాజ్ డిఇ మధుసూదన్ పంచాయతి రాజ్ ఏ ఈ సుబ్రహ్మణ్యం స్పెషల్ ఆఫీసర్ ఇమ్రాన్ ఎంపీడీవో శివప్రసాద్ అన్ని శాఖల అధికారులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పండుగలా.. ఇది మంచి ప్రభుత్వం..!

## - శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్





**దువ్వూరు, సూర్య వాస్తవం:** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం పండుగలా గ్రామాల్లో దూసుకుపోతున్నదని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం దువ్వూరు మండలంలోని గుడిపాడు గ్రామంలోని ఎంపీపీ పాఠశాలలో ఈ కార్యక్రమం పండుగలా జరిగింది. గ్రామ, మండల నాయకులతో పాటు గ్రామస్తుల నడుమ ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ ఈ వంద రోజుల్లో ప్రభుత్వం సాధించినటువంటి విజయాలను, అందించినటు వంటి సంక్షేమ పథకాలను, ఇచ్చిన మాట ప్రకారం ఈ ప్రభుత్వం అమలు చేసిన హామీలను గురించి గ్రామస్తులకు వివరించారు. మండలంలోని ప్రజలు ఆఫీసులకు వచ్చినప్పుడు వారి సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. మండలంలో చాలామంది దువ్వూరులో బస్టాండ్ ఏర్పాటు చేయాలని తనకు తెలియజేశారని, అందుకు16 లక్షల రూపాయలు నిధులతో త్వరలో బస్టాండ్ నిర్మాణం చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు. చెప్పిన హామీలను చంద్రబాబుకూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. చాలామంది అధికారులు గైర్హాజరయ్యారని, ఎందుకు హాజరు కాలేదు తెలపాలని మండల స్పెషల్ ఆఫీసర్ షేక్ ఇమ్రాన్ కు, ఎంపీడీవో శివప్రసాద్ ను కోరారు. అధికారులలో ఇంకా వైకాపా రక్తం ఉంది అని అన్నారు. డబ్బులు ఇస్తే పనిచేస్తాం అంటే వారి పైన కంటి చర్యలు తప్పవని తెలిపారు. ప్రతినెల లో ఒకసారి మండలంలోని అన్ని శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తారని తెలిపారు. అధికారులు ఇష్టా రాజ్యాంగచేసే జగన్మోహన్ రెడ్డికి 151 సీట్లు నుంచి 11 సీట్లకు వచ్చాయని ఆయన గుర్తు చేశారు. దువ్వూరు మండలంలో తనకు 3500 పైగా ఓట్లు మెజార్టీ లభించిందని, ఇంత మెజార్టీ తెప్పించిన నాయకులను, కార్యకర్తలను ఆదుకుంటాననని, మండలంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని సుధాకర్ యాదవ్ అన్నారు. 5 రూపాయలకే అన్న క్యాంటీన్ లలో మూడు పూటలా అన్నం పెడుతున్నారని తెలిపారు. తెలుగుగంగ ద్వారా అన్ని చెరువులకు నీరు అందించిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కిందని తెలిపారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, టిడిపి నాయకులు చలమయ్య, తుమ్మల రామకృష్ణారెడ్డి, పాపినేని రాంబాబు, కారపురెడ్డి సంజీవరెడ్డి, గంగిరెడ్డి గారి భాస్కర్ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ షేక్ ఇమ్రాన్ , మండల అభివృద్ధి అధికారి శివప్రసాద్ , వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి, ఉపాధి హామీ ఎపిఓ డాక్టర్ వసంత కుమార్, పంచాయతీరాజ్ ఏఈ సుబ్రహ్మణ్యం, విద్యుత్ శాఖ ఏఈ వీరారెడ్డి, ఎస్ ఐ వినోద్ కుమార్, పంచాయతీ కార్యదర్శి ఓబులేసు, సచివాలయ సిబ్బంది, తదితర టిడిపి కార్యకర్తలు, అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బంగారు దుకాణంలో చోరీ



**మైదుకూరు-సూర్య వాస్తవం:** కడప జిల్లా మైదుకూరు పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయలు సర్కిల్ దగ్గరలో ఉన్న బద్వేల్ రోడ్డున ఉన్నటువంటి ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన మిట్టా జ్యువెలర్స్ లోచోరీ కి పాల్పడి దొంగలు దాదాపు కేజీ బంగారం వెండి వస్తువులు ఎత్తుకెళ్లిన దొంగలు పెద్ద ఎత్తున బంగారు ఆభరణాలతో పాటుగా,వెండి ఆభరణాలు చోరీకి గురయ్యాయని స్పష్టం చేసిన దుకాణం యజమాని మిట్ట సుబ్బరాయుడు తెలియజేశారు.గత మూడు రోజులుగా మూసి ఉన్న దుకాణాన్నిసోమవారం తెల్లవారుజామున తెరవడంతో బయటపడ్డ దొంగతనం దొంగతనం ఆనవాళ్లు బయటపడకుండాసీసీ కెమెరాల హార్డ్ డిస్క్ ను ఎత్తుకెళ్లిన దొంగలు జ్యువెలరీ షాప్ వెనకనుంచి బాత్రూం కు రంధ్రం వేసి షాప్ లోకి చొరబడిన దొంగలుఈ విషయంపై పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేయడం జరిగింది.ఇటువంటి సంఘటనలు అక్కడక్కడ జరుగుతూ ఉండటంతో దొంగల భయంతో కడప జిల్లా ప్రజలను అడలిస్తూ దొంగలు ఎవరు లేని సమయాన్ని చూసుకొని కాపు కాసి పకడ్బందీగా తన చేతివాటాన్ని చూపిస్తున్నారు.

# 100 రోజుల్లో ప్రజా ప్రయోజన కార్యక్రమాలు



**ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే ప్రజా ప్రయోజన కార్యక్రమాలు ఎన్నో రూపొందించిందని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని రాజుపాలెం మండలంలోని చిన్నశెట్టి పల్లె టిడిపి నాయకులు సోమవారం తెలుగుదేశం ప్రభుత్వం వచ్చి 100 రోజులు అయిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేపట్టిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమాన్ని ఇంటింటికీ తిరుగుతూ తెలుగుదేశం ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు రాబోయే కాలంలో చేయబోయే సంక్షేమం పథకాలను చిన్నశెట్టి పల్లె ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు బయపురెడ్డి నరసింహారెడ్డి, గోపిరెడ్డి భాస్కర్ రెడ్డి, ముక్కుమల్ల హరిచంద్ర రెడ్డి, గౌరు వినోద్ కుమార్ రెడ్డి, సిద్దయ్య దూదేకుల, బొల్లవరం వెంకటేష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, బయపు రెడ్డి, పరందాపు రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** పట్టణంలోని రాణి తిరుమల దేవి కాలేజ్ ఆఫ్ సైన్సెస్ వారి ఫ్రెషర్స్ డే వేడుకలు సోమవారం రాయల్ కౌంటీ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎల్ తరుణ్ ఇంద్ర శేఖర్, ప్రిన్సిపల్ టీ చంద్రశేఖర్ రెడ్డి, డైరెక్టర్ అమర్నాథ్ రెడ్డి,కళాశాలలో చేరిన నూతన విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ మూడు సంవత్సరాల సుదీర్ఘ విద్యా కాలంలో బాగా కష్టపడి చదివి తల్లిదండ్రుల యొక్క ఆశ లను, ఆశయాలను నెరవేర్చే దిశగా అందరూ ముందుండాలని ఆ విధంగా భవిష్యత్తును రూపకల్పన చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి అధ్యాపకులు అధ్యాపకేత్ర బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విలేకరంటూ బెదిరింపులు

**వీరబల్లి-సూర్య వాస్తవం:** మండలంలోని ఓదివీడు పంచాయతీ దోల హరిజనవాడలో దూల సుబ్బమ్మ భర్త వెంకటేష్ బాలపాటి లక్ష్మీదేవి భర్త మోహన్ అదే గ్రామంలో శీను వెంకటరమణ విలేకర్ అని దొంగ పేరు చెప్పుకొని శుభమును టీచర్ లక్ష్మీదేవి లను కొట్టడం జరిగిందన్నారు భూమికోసం జంగ విలేకరి శీను గ్రామంలో ఇబ్బందులు పెడుతున్నారని అతనిపై జిల్లా కలెక్టర్కు మరియు ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు ఇతనిపై సంబంధిత అధికారులు విచారించి చర్యలు తీసుకోవాలన్నారు.

# బీమా రంగంలో ధృవతార ఎల్ఐసి



**కడప సిటీ-సూర్య వాస్తవం:** బీమా రంగంలో కేంద్రప్రభుత్వం ఆలోచిస్తున్న మార్పుల నేపథ్యంలో పాలసీదారుల సేవలను మరింత మెరుగుపరచి వారితో బంధాన్ని ధృడపరచుకుని ఎల్ఐసి బలోపేతానికి అందరూ కృషి చేయాలని సౌత్ సెంట్రల్ జోన్ ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సహాయ కార్యదర్శి జి.తిరుపతయ్య పిలుపునిచ్చారు. కడప డివిజన్ యూనియన్ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఆయన కార్మికుల కర్తవ్యాలను ప్రబోధించారు. కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడినా, దాని గత పదేళ్ళ విభజన విధానాలకు, ఆర్థిక విధానాలకు ప్రజలు మద్దతివ్వలేదన్నారు. దేశాల మధ్య సమస్యలు పరిష్కరిస్తామని గొప్పలు పోయే బదులు దేశంలోని మణిపూర్ సమస్యను పరిష్కరించేందుకు, కోల్కతా జూనియర్ డాక్టర్ పై అత్యాచారం లాంటి సంఘటనలను నివారించే దిశగా ప్రభుత్వం పని చేయాలన్నారు. నిరుద్యోగాన్ని నివారించాలని, ప్రభుత్వం చెబుతున్న ఎంప్లాయిమెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకం లోప భూయిష్టమైనదని అన్నారు. పర్మనెంట్ ఉద్యోగాలకు బదులు అప్రెంటీసు నియామకాలంటే శ్రమదోపిడికి అవకాశం ఇవ్వడమే అన్నారు. భిన్నత్వంలో ఏకత్వమే అసలైన భారతీయత అని, దీనిని ఆటంకపరిచే వారిని ఉపేక్షించరాదన్నారు. సమకాలీన పరిస్థితులపై అవగాహనతో సోదర సంఘాలతో సంఘీభావ కార్యక్రమాలను చేపడుతూ ముందుకు సాగాలన్నారు. మహాసభల్లో కడప సీనియర్ డివిజనల్ మేనేజర్ జి కె ఆర్ వి రవికుమార్ సందేశం ఇచ్చారు. జోనల్ కోశాధికారి ఆర్ శ్రీనివాసన్, సంఘాల ప్రతినిధులు చంద్రపాల్, రామాంజనేయులు, సుధీకర్, కామనూరు శ్రీనివాస్ రెడ్డి, అజీజ్, హరి, సుబ్బారెడ్డి మాట్లాడారు. మహాసభలకు డివిజన్ అధ్యక్షుడు అవధానం శ్రీనివాస్ అధ్యక్షత వహించారు, యూనియన్ పతాకావిష్కరణ చేశారు, ప్రధాన కార్యదర్శి రఘునాథ రెడ్డి ప్రవేశపెట్టిన కార్యవర్గ నివేదిక ఆమోదించారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

**యూనియన్ డివిజన్ నూతన కార్యవర్గం :**
అధ్యక్షులు : అవధానం శ్రీనివాస్, డిఓ, కడప,
ఉపాధ్యక్షులు :
పి.అయ్యవారురెడ్డి, డిఓ, కడప, వై కళ్యాణ్ , రాయచోటి
కెపి సూరిబాబు, అనంతపురం1 పిఎస్ రవిబాబు, ఆదోని ప్రధాన కార్యదర్శి : ఎ.రఘునాథరెడ్డి, డిఓ, కడప. సంయుక్త కార్యదర్శులు : జి వారిజాతమ్మ, డిఓ, కడప
కేసిఎస్ రాజు, డిఓ, కడప ఎస్ శ్రీనివాసులు, కదిరి ఆర్ సునీయకుమార్, కర్నూల్
కోశాధికారి : అమీనాపర్వీన్, కడప, సహాయ కోశాధికారి : పి రత్న కిషోర్, డిఓ, కడప, జోనల్ వర్కింగ్ కమిటీ సభ్యులు : కా. ఎస్ అక్బర్ బాషా (డి ఓ కడప).

## విభిన్న-ప్రతిభావంతులకు
# ప్రత్యేక పరికరాల శిబిరం



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** స్థానిక శ్రీనివాస నగర్ నందు సోమవారం దివ్యాంగుల సమావేశం ఏర్పాటు చేసి ఆల్ ఆఫ్ యు దివ్యాంగుల సేవా సొసైటీ రాష్ట్ర కన్వీనర్ అఫ్జల్, చలపతిరావు మాట్లాడుతూ జిల్లా విభిన్న ప్రతిభావంతుల సహాయ సంచాలకులు మండలంలోని విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యేక సహాయ పరికరాల శిబిరం, పరికరాల కోసం దివ్యాంగులు గురువారం ఉదయం తొమ్మిది గంటలకు నుంచే సాయంత్రం ఐదు గంటల వరకు అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ ఆవరణంలో ప్రొద్దుటూరు సెప్టెంబర్ నెల 26, 27 తారీఖున మండలాలలో నిర్వహించబోయే శిబిరమునందు విభిన్న ప్రతిభావంతులు పరికరాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. ఈ ప్రత్యేక శిబిరానికి హాజరయ్యే విభిన్న ప్రతిభావంతులు ఆధార్ కార్డు, యు డి ఐ డి కార్డు, సదరం సర్టిఫికెట్ మరియు రెండు పాస్పోర్టు సైజు ఫోటోలు వెంట తీసుకుని రావలెను. మండలాలలోని విభిన్న ప్రతిభావంతుల నాయకులు ప్రతి ఒక్కరికి తెలియజేసి వారికి అవసరమైన పరికరాలు అందే విధంగా ప్రతి ఒక్కరూ చొరవ తీసుకోవాలని, యుడిఐడి కార్డు ఖచ్చితంగా ఉండేలా అవగాహన కలిగించాలని తెలిపారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )